స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 246 * హైదరాబాదు 20—9—1963 శుక్రవారం * 6 పేజీలు 7 నయాపైసలు

101906

రాష్ట్ర సహకార శాఖ పునర్ నిర్మాణం

హైదరాబాదు, సెప్టెం 19

రాష్ట్ర సహకారశాఖ పునర్ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నవి. ఈ పునర్ నిర్మాణ పథకాన్ని అనుసరించి సహకార శాఖ పని ప్రాంతీయ ప్రాతిపదికపై విభజింపబడుతుంది. రాష్ట్రం నాలు ప్రాంతాలుగా విభజి పబడి ప్రతిప్రాంతానికి ఒక జాయింట్ రిజిస్ట్రారు ఇన్ చార్జిగా ఉంటారు. ఈ పునర్ నిర్మాణ పథకం అక్టోబరు 2 న తేదీ నుండి అమలులోకి వస్తుంది.

జైపూరు [ఒరిస్సా] లో ట్రాన్సుమిటర్ కేంద్రం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

ఒరిస్సా రాష్ట్రంలోని జైపూరులో 10 కిలోవాట్ల పౌనఃపున్యం గల ట్రాన్సుమిటరు తాలూకు భవన నిర్మాణపుపని దాదాపు పూర్తయిందనీ కురదలా పనులు కూడా రు సంవంబరు నాటికి అయిపోతాయనీ, ఆ ట్రాన్సుమిటరు కీ ప్రానికి అంచనా వ్యయం మొత్తం రూ. 12 లక్షలనీ కేంద్ర సమాచార రేడియో శాఖ ఉపమంత్రి శ్రీ శామ్‌నాథ్ లోక్ సభలో శ్రీ రామనంద్ర ఉలాకా ప్రశ్నకు యిచ్చిన సమాధానములో తెలియచేశారు.

నిన్న ఆసిఫ్ నగర్ రైఫిల్స్ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ 6వ సమ్మేళనానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పాయ్ రైఫిల్ షూటింగ్ పోటీలు తిలకిస్తున్నారు.

గుజరాత్‌లో క్రొత్త మంత్రిమండలి ప్రమాణ స్వీకారం

అహ్మదాబాద్, సెప్టెం 19

బల్వంతరాయ్ ముఖ్యమంత్రిగా క్రొత్త మంత్రిమండలి నేడు గుజరాత్‌లో ప్రమాణ స్వీకారం చేసింది. గవర్నర్ మెహదీ నవాజ్ జంగ్ మంత్రులచే ప్రమాణ స్వీకారాన్ని జరిపించారు.

ముఖ్యమంత్రితో సహా ఏడుగురు మంత్రులు, ఆర్గురు ఉపమంత్రులు ప్రమాణ స్వీకారాన్ని చేశారు.

పదవీ విరమణ చేసిన ముఖ్యమంత్రి డా॥ జీవరాజ్ మెహతా, గుజరాత్ ప్రధాన న్యాయమూర్తి జె. ఎం. షెలాత్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభుదాస్ పటేల్, శాసన సభ సభ్యులు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ఇతర పౌరులు ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

గుజరాత్ క్రొత్త ముఖ్యమంత్రి బల్వంత్‌రాయ్ మెహతా సాధారణ పరిపాలన ఆర్థిక పరిశ్రమలు విద్యుచ్ఛక్తి శాఖలను ఉంచుకున్నారు. మాంచెదేశాయి హోంసమాచార న్యాయ శాఖలు, మిస్ ఇందుమతి చిమన్‌లాల్‌కు విద్యా సాంఘిక సంక్షేమ మద్యనిషేధ శాఖలు ఇవ్వబడినవి. వీరుకాక విజయకుమార్ త్రివేది, ఉత్సవభాయిపార్థ్, మోహన్‌లాల్ వ్యాస్, వాజుభాయిషా, క్యాబినెట్ హోదా మంత్రులు, ఇక ఉపమంత్రులు:- బహదుర్ భాయ్‌పటేల్, మార్ దేవ్‌జి, ఉడెజ్రా, ఊర్మిళా బెన్ భాన్, డాక్టరుదేవేంద్రదేశాయి, మాధవ్‌సింగ్ సోలంకి, శివశంకర్ పాండ్య.

ఒరిస్సా శాసనసభలో అవిశ్వాస తీర్మానాల ఓటమి

భువనేశ్వర్, సెప్టెం 19

మూడురోజులపాటు దాదాపు 12 గంటల సమయం వెచ్చించి చర్చించిన అనంతరం ఒరిస్సా శాసనసభలో కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలు ప్రతిపాదించిన మూడుఅవిశ్వాస తీర్మానాలూ నోటిటుతో ఓడింపబడ్డాయి.

ముఖ్యమంత్రిశ్రీపట్నాయక్ జవాబు ప్రసంగం అనంతరం స్పీకర్ తీర్మానాల్ని ఓటుకు పెట్టగానే కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలవారు, ఇద్దరు స్వతంత్రులు వాకౌట్ జరిపారు సభలో ఉన్నవల్గురు కమ్యూనిస్టు సభ్యులు ఓటింగులో పాల్గొలేదు.

1961 డిసెంబరు 8వ తేదీన ఇంతకు మునుపు ఒకసారి ఇలాగే అవిశ్వాస తీర్మానం ఓడిపోయింది.

ఆంధ్రప్రభ లిమిటెడ్ కేసు

న్యూఢిల్లీ, సెప్టెం 19

1959 ఏప్రిల్‌లో ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ లిమిటెడ్ వ్యాపారాన్ని మూసివేయడం లాకౌట్ కిందికే వస్తుందని మద్రాస్ స్పెషల్ ఇండస్ట్రియల్ ట్రిబ్యూనల్ ఇచ్చిన ఉత్తర్వుపై అపీల్ చేసుకోవడానికి ఆంధ్రప్రభలిమిటెడ్‌కు సుప్రీంకోర్టు ప్రత్యేక అనుమతిని ఇచ్చింది.

రైల్వేలమంత్రిగా శ్రీ హెచ్.సి. దాసప్ప నియామకం

శ్రీ బాలిరామ్ భగత్‌కు ప్లానింగ్ శాఖ

న్యూఢిల్లీ, సెప్టెం 19

శ్రీ హెచ్. సి. దాసప్ప ఎం. పి. క్యాబినెట్ హోదాగల రైల్వేల మంత్రిగా నియమింపబడినటులు రాష్ట్రపతి భవనం నుండి వెలువడిన ప్రకటన తెలుపుతున్నది.

ఇప్పటి వరకు ఆర్థిక శాఖ ఉప మంత్రిగా ఉన్న బాలిరామ్ భగత్ స్టేట్ మంత్రిగా మార్చబడి ప్లానింగ్ శాఖ ఇవ్వబడినది.

శ్రీ దాసప్పను కలుపుకొని క్యాబినెట్ హోదాగల మంత్రులు కేంద్రములో మొత్తము పది మంది. శ్రీ దాసప్ప వయస్సు 68 సంవత్సరాలు కర్నాటక ప్రాంతానికి చెందిన వారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్. గత మే నెలలో వీరు ఈ స్థానానికి ఎన్నుకోబడినారు. 1957 నుండి వీరు లోకసభ సభ్యులుగా ఉన్నారు. 1959 నుండి ఇటీవలి వరకు లోకసభ అంచనాల కమిటీ సభ్యులు.

శ్రీ దాసప్ప సతీమణి శ్రీమతి యశోధర ఇప్పటి మైసూరు ప్రభుత్వములో మంత్రిణి.

బాలిరామ్ భగత్ 1952 ఆగస్టులో ఆర్థికశాఖ పార్లమెంటరీ కార్యదర్శిగా నియమింపబడి 1956 జనవరిలో అదే శాఖలో ఉపమంత్రిగా చేయబడినారు. వీరు 1952 నుండి లోకసభ సభ్యులు.

శనివారం నాడు దాసప్ప పదవీ ప్రమాణాన్ని స్వీకరిస్తారు.

సైనిక శాఖలో అత్యవసర కమిషన్డు ఉద్యోగాలు

గరిష్ట వయఃపరిమితి తగ్గింపు

న్యూఢిల్లీ, సెప్టెం 19

సైనిక శాఖలో అత్యవసర కమిషనుడు ఉద్యోగాలకు కోరునే అభ్యర్థుల గరిష్ట వయోపరిమితిని 30 సంవత్సరాల నుంచి 27 సంవత్సరాలకు 1964 జనవరి 1వ తేదీనుంచి తగ్గించడానికి నిర్ణయించబడినదనీ ఆ తేదీ తర్వాత దరఖాస్తులు పంపే అభ్యర్థుల వయస్సు తగ్గించిన పరిమితిలోపు వుండాలనీ కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియచేసింది.

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకు అదనపు మొత్తాలు

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

హైదరాబాదు, సెప్టెం 19

మూడవ ప్రణాళికా కాలంలో విద్యుచ్ఛక్తి పథకాల అసలుకు మరికొంత ధనం అదనముగా కేటాయించబడుతుందని ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాలకై ప్రణాళికా పరిధిలోకాక అదనముగా మరికొంత ధనాన్ని రాష్ట్రానికి కేంద్రం ఇచ్చుటకు వాగ్దానం చేసింది. ఈ సహాయం రు. 9 కోట్లు ఉండవచ్చు అని వీరన్నారు.

ప్రణాళికా పరిధిలోనైతేనేమి వేరుగానైతేనేం విద్యుచ్ఛక్తి పథకాలపై రు. 89 కోట్లు ఖర్చు చేయబడుతాయి. అసలుకు మూడవప్రణాళికా కాలంలో విద్యుచ్ఛక్తి పథకాలపై ఖర్చుచేయ నిర్దేశించిన మొత్తము రు. 64.8 కోట్లు.

ఈ సంవత్సరాంతము వరకు 48 వందల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యము కల్పించబడుతుంది.

మూడవ ప్రణాళిక యొక్క ఈ సంవత్సరాంతం వరకు రు. 160 కోట్లు ఖర్చు అవుతాయని రాష్ట్ర ప్రణాళిక యొక్క మొత్తం వ్యయం రు. 805 కోట్లని ఆర్థిక మంత్రి తెలిపారు. మిగతా రు. 1.5 కోట్లు వచ్చే రెండు ఏండ్లలోగా ఖర్చు పెట్టబడాల్సి ఉన్నది.

సమితిలో ఆఫ్రికా - ఆశియా రాజ్యాలకు సమానప్రాతినిధ్యం

అజెండాలో చేర్చడానికి సారధ్య సంఘం ఆమోదం : జాతి విద్వేష విధానం, చైనా ప్రాతినిధ్యంశాలు కూడా

న్యూయార్కు, సెప్టెం 19

భద్రతామండలిలోను ఆర్థిక వ్యవహారాల మండలిలోను సమాన ప్రాతినిధ్యం ఇవ్వబడాలని అసెంబ్లీ జనరల్ కమిటీ ఏర్పాటులో కూడా సమాన ప్రాతినిధ్యం అందజేయాలనీ ఆశియా - ఆఫ్రికా రాజ్యాలు కావించిన అభ్యర్థనను అజెండాలో చేరుస్తూ ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ సారధ్య సంఘం సిఫార్సు చేసింది.

ఈ సిఫార్సుకు ఎవరూ ఎట్టి అభ్యంతరమూ చెప్పలేదు.

అజెండాలో దక్షిణాఫ్రికా జాతి విద్వేష విధానాన్ని గురించిన చర్చకు అవకాశం కల్పించే ప్రతిపాదనకు దక్షిణాఫ్రికా నిన్న సారధ్యసంఘ సమావేశంలో అభ్యంతరం తెలిపింది. పలువురు సభ్యులుఅనుకూలముగా మాట్లాడిన అనంతరం జాతి విద్వేష విధానం ఐక్యరాజ్య సమితిలో చర్చించడానికి అజెండాలో చేర్చుచూ నిర్ణయించబడింది కూడా.

అల్జీరియా ప్రతిపాదనపై సమితిలో చైనా ప్రాతినిధ్య సమస్యను అజెండాలో చేర్చేందుకు సారధ్య సంఘం ఆమోదించి రేపు ఇందుకు అనుకూలముగా 12ఓట్లు, ప్రతికూలముగా ఒక్క ఓటు వచ్చాయి, 8 రాజ్యాలు ఓటు చేయలేదు.

ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధిసభ సారధ్య సంఘంలో 21 రాజ్యాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి.

ట్రాన్స్‌మిటర్ ఒప్పందంపై ఉభయదేశాలమధ్య చర్చలు

ఎట్టి సవరణలను అమెరికా ఆమోదించలేదు

న్యూఢిల్లీ, సెప్టెం 19

వాయిస్ ఆఫ్ అమెరికా ట్రాన్సిమీటర్ ఒప్పందానికి సంబంధించి భారత విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మరియు అమెరికా రాయబార కార్యాలయం మధ్య ఇంకనూ సంభాషణలు కొనసాగుతూనే ఉన్నవనీ. అయితే ఇతరులూ అమెరికా ఒప్పందంలో ఎట్టిసవరణలు చేయడానికి ఆమోదించలేదనీ సమాచార ప్రసార కాస్టింగ్ ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ నేడు రాజ్యసభలో లిఖిత పూర్వకమైన సమాధానంలో పేర్కొన్నారు.

శక్తిమంతమైన మీడియమ్ వేవ్ ట్రాన్స్‌మిటరును ఏ ఇతర దేశము నుండియినా పొందడానికి విదేశీమారక ద్రవ్యఇబ్బందులవల్ల ఎట్టి ప్రయత్నం చేయలేదని ఉపమంత్రి సభ్యుడు శ్రీ ముఖర్జీకి తెలియజేశారు.

కొన్ని షరతులపైన వాయిస్ ఆఫ్ అమెరికా తమంతట తాముగా ఎట్టి ట్రాన్స్‌మిటర్ ఇవ్వ సంకల్పించినదని మంత్రి పేర్కొన్నారు.

కేరళమంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన

శంకర్, చాకోపై అవినీతి, అధికార దుర్వినియోగఆరోపణలు

త్రివేంద్రం, సెప్టెం 19

శ్రీ శంకర్ నాయకత్వాన గల కేరళ కాంగ్రెస్ మంత్రివర్గంపై, నేటి అసెంబ్లీలో, కమ్యూనిస్టు ప్రతిపక్ష పార్టీఉపనాయకుడు శ్రీ సి అచ్యుత మీనన్ అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. ముఖ్యమంత్రి; మరియు హోంమంత్రి శ్రీ పి.టి.చాకోలు అవినీతికి పాల్పడినట్టు మరియు అధికార దుర్వినియోగం చేసినట్టు ఆరోపణలు చేశారు.

ముఖ్యమంత్రి, మరియు పరిశ్రమల మంత్రి శ్రీ కె. దామోదర మీనన్‌కు వ్యతిరేకంగాచేసిన అవినీతిఆరోపణలపై న్యాయ విచారణ జరిపించాలన్న తమ పార్టీ డిమాండును శ్రీ మీనన్ తిరిగి పేర్కొన్నారు.

ఈ ఇరువురు మంత్రులపై చేయబడ్డ ఆరోపణలను ప్రధాన మంత్రి పరిశీలిస్తున్నట్టు చెప్పబడుతున్నదని కమ్యూనిస్టు నాయకుడు అన్నారు. కొందరు కేరళ రాష్ట్ర మంత్రులపై చేయబడిన ఆరోపణలనువిచారి చడానికి కాంగ్రెస్ కార్యవర్గంకూడానిర్ణయించుకున్నట్టు చెప్పబడుతున్నదని ఆయన అన్నారు.

కాని, పార్టీ (కాంగ్రెస్ స్థాయిలో ఏది జరిగినప్పటికీ, తన పార్టీ (కమ్యూనిస్టు) సంతృప్తి పడలేదని మీనన్ తెలిపారు.

ఇది ప్రజలకు సంబంధించిన విషయం గనుక ఈఆరోపణలపయి న్యాయవిచారణ జరగాలని ఆయన వెల్లడించారు.

నవంబరులో రాష్ట్ర శాసన సభ సమావేశం

హైదరాబాద్, సెప్టెం 19

నవంబరు 9 వ తేదీన ప్రారంభమయ్యే రాష్ట్ర శాసనసభ సమావేశం మూడు వారాలపాటు కొనసాగుతుంది. శాసనసభ శాసనమండలి సమావేశాల రాష్ట్రగవర్నరు ప్రారంభిస్తారు. ఈ సమావేశంలో కోఆపరేటివ్ బిల్లు, గ్రామపంచాయతీలబిల్లు, వ్యవసాయ విశ్వవిద్యాలయ బిల్లు చర్చకు వస్తాయి.

ఆడంబర వ్యతిరేక సత్యాగ్రహానికి మహత్తర విజయం

చేకూరిందని గోరా వెల్లడి

విజయవాడ, సెప్టెం 19

నిరాడంబరసూత్రాన్ని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఆమోదించడం వల్ల హైదరాబాదులో గత వారంలో జరిపిన తమ సత్యాగ్రహ ఉద్యమానికి చెప్పుకోదగ్గ లాభము చేకూరిందనీ, ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక సమత ఉద్యమ స్థాపకులు శ్రీ గోపరాజు రామచంద్రరావు (గోరా) నేడిక్కడ అన్నారు.

ఆడంబరాలు విపరీతాలనీ ముఖ్యమంత్రి గ్రీన్‌ల్యాండ్స్ నుండి మరోచిన్న నివాసగృహానికి మారాలని కోరుతూ గత వారం గ్రీన్‌ల్యాండ్స్ ముందు శ్రీ గోరా మరియు ఆయన వాలంటీర్లబృందం సత్యాగ్రహం చేసిన విషయం పాఠకులకు విదితమే.

ప్రజాస్వామ్య సక్రమ పద్ధతిలో పురోభివృద్ధి చెందడానికి గాను సామాన్య ప్రజలను కష్టతులను చేయడానికి ప్రముఖ ఉద్యమం ఆవశ్యకత ఎంతో ఉన్నదని శ్రీ గోరా నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

అధికారంలో ఉన్నట్టి తమ ప్రతినిధులను కంట్రోలు చేయడానికిగాను ప్రజలలో సత్యాగ్రహభావన కలగడం అవసరమని ఆయన అన్నారు.

చైనాకు మరోసారి ప్రావదా మందలింపు

మాస్కో, సెప్టెం 19

చైనా- ఇండియా సరిహద్దు సమస్య తీవ్ర పరిస్థితులకు కూడలి కాకుండా ఉండేందుకు సాధ్యమయినంత త్వరలో శాంతియుతంగా పరిష్కరింపబడాలని రష్యా కోరుతున్నదని నేడొక సంపాదకీయం ప్రావదా పత్రికలో ప్రచురించబడింది.

తటస్థ రాజ్యాలు సూచించిన పరిష్కార ప్రతిపాదనలను భారత దేశం ఆమోదించినా చైనా కలిసి రాకపోవడంవల్ల ఏనాడో సంప్రదింపుల ద్వారా పరిష్కారం కాగల ఈ సమస్య ఇంకా తేలలేదనికూడా ఆ సంపాదకీయంలో ఉంది.

ఇండియాతో యుద్ధం చేయ సంకల్పించి ఆందుకు రష్యా చేయూతను పెకింగ్ నాయకులు ఆశించి ఉన్నట్లయితే రష్యా వైఖరిపట్ల పెకింగ్ నాయకులు నిస్పృహావేశాలకు లోనుకావడం సహజమేనని కూడా ఆ సంపాదకీయంలో పేర్కొనబడింది.

ఆఫ్రికా ఆశియా దేశాల సుహృద్భావ కృషినికోరి కూడా చైనా అవిసూచించిన పరిష్కార మార్గాన్ని నిరాకరించినందుకు ప్రావదా విమర్శించింది. చైనా విధానంవల్ల సామ్రాజ్యవాదుపైన వలసరాజ్య విధానంపైన ఆఫ్రికాఆశియా రాజ్యాలు ఏకోన్ముఖముగా సాగించే పోరాటం బలహీనపడిందని ప్రావదా వ్రాసింది. ఇండియా చైనాలమధ్య సంబంధాలు బెడిసి అనవసరముగా అన్యాయమైన రక్తపాతానికి దారితీసినట్లు కూడా ప్రావదా వ్రాసింది.

యు.పి.లో తుంభవృష్టి వరదలకు 44మంది మృతి

మీరట్, సెప్టెం 19

ఉత్తరప్రదేశ్‌లో గతవారం సంభవించిన తీవ్రవర్షాలకు వరదలకు మొత్తం 44 మంది చనిపోయారని తెలుస్తున్నది.

ఒక్క మీరట్ జిల్లాలోనే 30మంది చనిపోయారు, 40 పశువులు కూడా నష్టమయ్యాయి. 10 వేల ఎకరాల్లో పంటకూడా ముంపపాలైంది.

అలీగఢ్ జిల్లాలో ఆర్గురు చనిపోయారు వెయ్యి ఇండ్లు కూలిపోయాయి. 30 గ్రామాలు నీట మునిగిపోయాయి. అల్మోరాజిల్లాలోకూడా ఆర్గురు చనిపోయారు బిజనోర్ జిల్లాలో ఇరువురు చనిపోయారు, చెరకు, వరి, పశుగ్రాసం పంటలు దెబ్బతిన్నాయి.

దాడి దోపిడి

బిహార్ షరీఫ్, సెప్టెం 19

పాట్నా రాంచీరోడ్డుపై భవాన్ భన్వారీ బ్రిడ్జి వద్ద సాయుధ దుండగులు ఒక టాక్సీని, ఒక ట్రక్కును అపి నగదును రు. 6 వేలు విలువచేసే ఆభరణాలను దోచుకున్నారు. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది.

మున్సిపల్ పార్టీ నాయకుని రిపోర్టు తెప్పించడానికి బ్రహ్మయ్యకుఅధికారం

హైద్రాబాద్, సెప్టెం 19

మేయర్ ఎన్నికకు సంబంధించి మున్సిపల్ కాంగ్రెసు పార్టీ నాయకుని వద్దనుండి ఒకనివేదికను తెప్పించి, తగుచర్యలను గయికొనడానికి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యకు సిటీ బోర్డు నిన్న అధికారాన్ని దత్తం చేసింది.

మునిసిపల్ కాంగ్రెసుపార్టీ సమావేశానికి పి. సి. సి. పరిశీలకుడుగా హాజరయిన శ్రీ సుబ్బరాజు ప్రసంగాన్ని సిటీ బోర్డు సభ్యులు ఆలకించారు. మేయర్ ఎన్నిక వ్యవహారానికి సంబంధించి హైదరాబాద్, సికిందరాబాద్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు సమర్పించిన నివేదికలను కూడా ఈ సమావేశం పరిశీలించినది. ఈ రెండు నివేదికలను దృష్టిలో ఉంచుకొని మునిసిపాల్టీ నాయకుని రిపోర్టుపై పి. సి. సి. అధ్యక్షుడు చర్యగయికొనాలని సమావేశం నిర్ణయించినది.

ఇండిపెండెంట్ సభ్యులయిన శ్రీయుతులు కె. లక్ష్మీనారాయణ, గుర్బక్ సింగ్, గోకుల్ చంద్, యమ్. హనుమంతరావు, జి. గండయ్యను పార్టీలో చేర్చుకోడానికి బోర్డు నిర్ణయించింది.

మునిసిపల్ పార్టీ సభ్యత్వం కోసం దరఖాస్తు పెట్టకున్న తదితర సభ్యులయినా, సిటీ కాంగ్రెసు కమిటీ అభిప్రాయాన్ని స్వీకరించిన మీదట పార్టీలోనికి చేర్చుకోవలసి నదిగా బోర్డు పి. సి. సి అధ్యక్షుడిని కోరినది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

దాదాపు 19.88 లక్షల మంది ప్రయోజనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

ఈ ఏడాది జూన్ 30 తో ఆఖరైన సంవత్సర పాదంలో ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకాన్ని తీసుకొని రాష్ట్రంలో రెండుచోట్లా మద్రాసు రాష్ట్రంలో ఒక చోటా వర్తింపచేశారు.

ఈ పథకం క్రింద లాభం పొందుతున్న ఉద్యోగుల సంఖ్య 1963 జూన్ 30 నాటికి దాదాపు 19.88 లక్షలు.

వైద్య సదుపాయం

ఆంధ్రప్రదేశ్‌లో గుంతకల్లు. మార్కాపురంలోనూ, ఇంకో నాల్గు రాష్ట్రాలలోని ప్రాంతాలలోనూ, యీ పథకం క్రింద భీమాచేసుకొన్న ఉద్యోగుల కుటుంబాలకు కూడా వైద్యచికిత్సా సౌకర్యాలు విస్తృతము చేయబడ్డాయి.

1963 జూన్ 30 నాటికి యీ పథకము క్రింద వైద్యసౌకర్యం పొందుతున్నవారు 33.10లక్షల మంది అని అంచనా.

స్థానిక కమాండర్ల సమావేశానికి పాక్ అంగీకారం

షిల్లాంగ్, సెప్టెం 19

అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని పాకిస్తాన్ స్థానిక విభాగపు కమాండరు మరియు కరింగంజ్ సిల్హట్ సరిహద్దు ప్రాంత భారత కమాండరు నుధ్య సంప్రదింపులు కొనసాగించడానికి పాకిస్తాన్ ప్రభుత్వము అంగీకరించింది. కాచార్ జిల్లా లాతిజిల్లా ప్రాంతంపై పాకిస్తానీ సైనికులు కాల్పులు సాగిస్తుండటమువల్ల భారతప్రభుత్వం స్థానిక కమాండర్ల సమావేశాన్ని కోరిన సంగతి పత్రికాపాఠకులు ఎరుగుదురు.

కరింగంజ్ సిల్హెట్ సరిహద్దులోని సుతార్‌ఖాదిపద్ద రేవు ఈ ఇద్దరు కమాండర్ల సమావేశం జరుగుతుంది.

గత ఆదివారం లగాయతు పాకిస్తానీసైనికులు జరుపుతున్న కాల్పులవల్ల ఈ ప్రాంతంలో ముగ్గురు గాయపడి వారిలో ఒకరు మరణించారు.

పాకిస్తాన్ సైనికులు ఇటీవలాతిజిల్లా ప్రాంతంపై కాల్పుల సాగిస్తూనే ఉన్నారు. భారతగస్తీ సైనికులు స్వీయరక్షణార్థం మాత్రమే ఎదురు కాల్పుల జరుపవలసివస్తున్నది. పాకిస్తాన్ సైనికులు భారతభూభాగంలోకి 150 గజాల లోపు చొచ్చుకొనివచ్చి ఒక స్థావరాన్ని నిర్మించుకొన్నారట, కొన్ని కందకాల ఏర్పరచుకొన్నారట.

చైనాలో భారతీయుల ఇడుములు

న్యూఢిల్లీ, సెప్టెం 19

చైనాలో ఇంకా 27మంది భారతీయులున్నారని వారు చైనా ప్రభుత్వము చేతుల్లో చాలా ఇబ్బందుల అనుభవిస్తున్నారని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

ఈ పథకం క్రింద భీమా చేసుకొన్నవారికీ, వారిపై ఆధారపడివున్నవారూ, మొదలయినవారికి 1963 జూన్ 30 తో అంతమైన సంవత్సర పాదంలో మొత్తం కోటి రూపాయలు పైగా చెల్లించబడింది.

1963 జూన్ 30 నాటికి యీ పథకము క్రింద దేశంలో 481 ఆసుపత్రులలో వైద్య చికిత్సా సౌకర్యాలు కల్పించారు.

విషయాన్ని విస్మరించి ప్రసంగించినందుకు పాక ప్రతినిధి మందలింపు

బెల్‌గ్రేడ్, సెప్టెం 19

పార్లమెంటరీ యూనియన్ ప్రాథమిక సమావేశంలో శాంతిపరిరక్షణకు సంబంధించిన ఒక తీర్మానంపై చర్చ జరుగుతూన్న సందర్భంలో కాశ్మీర్ సమస్యను చర్చకు తీసుకురావడానికి ప్రయత్నించిన పాకిస్తాన్ ప్రతినిధిని అధ్యక్షుడు నివారించాడు.

శాంతికాముక పాకిస్తాన్, విదేశాంగ విధానానికి కాశ్మీర్ సమస్య "ఉత్తమదిదర్శనము"ని ప్రతినిధిసుల్తాన్ పేర్కొనగా, ఈ వివాదంపై పాకిస్తాన్ ఖరిని వల్లిస్తూ ప్లెనిపైట్‌కు ఆదేశించినందుకు ఇండియాను దుయ్యబట్టసాగాడు.

అధ్యక్ష స్థానంలోఉన్న ఇథియోపియా ప్రతినిధి మైకేల్ గంకొట్టి, "దర్శనియాంశంపైనే మాట్లాడవలసిందిగా మిమ్మల్ని కోరవచ్చా" అని పాక్ సభ్యుడిని మందలించారు.

దానిపై తాను భారత-పాకిస్తాన్ వివాదంపై వ్రాసుకొచ్చిన పాఠంలోని భాగాలను చదవడం అమాంతంగా ఆపివేశాడు.

భారత-పాకిస్తాన్ వివాదాన్ని పార్లమెంటరీ యూనియన్ ప్రాథమిక సమావేశంలో ప్రస్తావించేందుకు పాకిస్తాన్ ప్రతినిధులు ప్రయత్నించడం ఇది నాల్గవసారి,

భారతదేశ వ్యతిరేక ప్రచారానికి ఈ పార్లమెంటరీ యూనియన్ సమావేశాల్ని సాధనముగా వాడుకోడానికి పాకిస్తానీయులు చేస్తున్న ప్రయత్నం పట్ల పెక్కుమంది ప్రతినిధులు విచారాన్ని వ్యక్తపరిచారు.

పాకిస్తాన్‌తో ఇండియా నిర్బంధ ఒప్పందాన్ని కుదుర్చుకోడానికిఎంతగా ప్రయత్నిస్తున్నప్పటికీ, ఈ సమస్యను యుద్ధద్వారానే పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదని భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ పి. గోవిందమేనన్ అన్నారు

టెక్స్టైలు విశాల సహకారపరపతిసంఘం

[గోలకొండ పత్రిక విలేఖరి]

జోగిపేట, సెప్టెం 19

అందోలు తాలూకా టెక్స్టైలు విశాల సహకార పరపతి సంఘ ఎన్నికలు యీనెల 28వ తేదీన ఉదయము 11 గంటలకు సంఘ గోదాము ఆవరణలో జరుగును.

యీ సమావేశమునకు సంఘ అధ్యక్షులు శ్రీఎస్.వి. పురుషోత్తమాచార్య అధ్యక్షత వహించగలరు.

విద్యార్థి సంఘ ఎన్నికలు

జోగిపేట పట్టణ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగి యీ క్రిందివారు ఎన్నికైనారు:

అధ్యక్షుడుగా పి. విశ్వనాథం, కార్యదర్శిగా పి. లక్ష్మీనారాయణ, విద్యాశాఖ కార్యదర్శి ఎస్.గంగారాం, సాంస్కృతిక కార్యదర్శి పి. రాంరెడ్డి, గేమ్సు కార్యదర్శి ఎస్. ఎల్లప్ప.

టిబెట్ కాందిశీకులకు సహాయం

లండన్, సెప్టెంబరు 19

మైసూరు రాష్ట్రంలోని బైలికుప్ప చేరువలో టిబెట్ కాందిశీకులకు పునరావాసం ఏర్పాటు చేసేందుకు రూ. 3,500లు చేసే 60 ఆవులనూ, రెండు ఎద్దులనూ విల్టుషైర్ లోని బ్రూంబిడ్జి అనే ఇంగ్లీషు పట్టణం విరాళముగా ఇవ్వనున్నది. ఆరు గ్రామాలలో పునరావాసం ఏర్పాటు చేసే టిబెట్ కాందిశీకకుటుంబములు మంచిమంచి పశువులను పెంచడానికి తోడ్పడుతుంది ఈ విరాళం.

ఈ ఆవులను కొనడానికి కావలసిన డబ్బును సంతరించేందుకు ఒక దుకాణము అంతర్జాతీయ సహాయ సంఘం ఏర్పాటుచేసినది. బ్రూంబిడ్జి పట్టణ వాసులు ఉచితంగా ఇచ్చిన వస్తువులను దుకాణంలో అమ్ముతున్నారు.

ఈ దుకాణం వారంలో మూడు రోజులు పనిచేస్తుంది. సరకులను సంతరించి, అమ్మేపని స్వచ్ఛంద సేవకులు చేస్తున్నారు.

రాష్ట్రపతి చే సర్దార్ పటేల్ విగ్రహావిష్కరణ

న్యూఢిల్లీ, సెప్టెం 19

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నిన్న ఢిల్లీ పార్లమెంటుభవనాలకు కాంతి కూడలిలో సర్దార్ వల్లభాయి పటేల్ కాంస్య విగ్రహానికి ఆవిష్కరణోత్సవము జరిపారు. ఈ విగ్రహం 18 అడుగుల ఎత్తున్నది.

పార్లమెంటు భవనానికి ఎదురు ముఖముగా ఈ విగ్రహం 18 అడుగుల ఎత్తు వేదికమీద నిలుపబడింది.

"భారతీయ సమైక్యతా శిల్పి"అని ఆ విగ్రహం దిగువన వ్రాసిన ఫలకము ఏర్పాటైంది. పటేల్ స్మారక ట్రస్టు వారు సూచించిన అనేక శిల్పికల్లో ప్రధాని శ్రీ నెహ్రూ ఈ శిల్పికను ఎన్నుకున్నారు.

11 వ వారం

వసంత్ జోగ్లేకర్:

ఆజ్ బార్ కల్

సంగీతం: రవి పాటలు: సాహిర్

* అశోక్‌కుమార్, సునీల్‌దత్, నంద, తనూజ, ఆగ.

దిల్ షాద్

హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

—దిల్ షాద్ విడుదల

2 వ వారం:

గురుదత్స్ రజతోత్సవ చిత్రం:

చౌధ్వీ కా చాంద్

(పూర్తి నిడివి రంగుల చిత్రం)

తా: వహీదా రెహమాన్, గురుదత్, రెహమాన్, మినూ ముంతాజ్, జానీవాకర్.

ప్యాలెస్

హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

శోభకృత్ సం॥ ఆశ్వయుజ శు॥ తదియ పూర్తి చిత్త రా 12-42 ఉ వ 7-1 మొ: 8-47 వరకు (శాలివాహన శకము: 29-6-1885) 20-9-1963 శుక్ర వారము

> "కాలుఁజేయు మొదలు గాఁగల నాయంకకములలోన నిన్నుఁ గలయ దొకటి యేని రిత్త యిప్పుడేటికిఁ గటకటం బడుచు నిట్లు దూరఁ బలికి తధిప."
>
> —భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 సెప్టెంబరు 1963

శుక్ర వారము

చైనా లాబీ

—(o)—

లోక సభలో మన విదేశాంగ విధానము మీద చర్చ జరిగిన సందర్భమున మాట్లాడుచు భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ చైనాలాబీని గురించి చెప్పిన సంగతి మిక్కిలి గమనార్హమైనది. భారత దేశములో కమ్యూనిస్టు చైనాకు అనుకూలవర్గమైన ఒకలాబీ ఉండడము విచారకరమని, దురదృష్టకరమని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ అభిప్రాయపడినారు. మన దేశములోని చైనా లాబీ కమ్యూనిస్టుచైనాకు అనుకూలముగా బహిరంగముగా, రహస్యముగా ప్రచారము జరుపుచున్నదని, చైనాపక్షాన వాదనలు చేయుచున్నదని శ్రీ నెహ్రూ లోకసభలో తెలిపినారు. అంతేగాక కమ్యూనిస్టు చైనా అనుసరించుచున్న విధానము, అవలంబించుచున్న వైఖరి సరియైనవని మన దేశములోని చైనాలాబీ వాదించుచున్నదని గూడ శ్రీ నెహ్రూ వెల్లడించినారు. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ వ్యాఖ్యానించినట్లు మన దేశములో చైనాలాబీ ఉనికి కేవలము విచారకరమైన విషయము మాత్రమే కాదు; చైనాలాబీ అమలుజరుపుచున్న కార్యకలాపాలు సూటికి నూరు పాళ్లు లజ్జారహితమైనట్టివి. సిగ్గు విడిచి చైనాలాబీ పెద్దయెత్తున దేశద్రోహకర కార్యకలాపాలను కొనసాగించుచున్నదని చెప్పుటకు కావలసినన్ని నిదర్శనాలు కనిపించుచున్నవి. గడచిన సంవత్సరము అక్టోబరు,నవంబరు మాసాలయందు చైనాలాబీ పంచమాంగదళ కార్యకలాపాల వలననే కమ్యూనిస్టు చైనామూకలు నేఫా,లఢక్ సరిహద్దులలోనికి సులభముగా ప్రవేశించ గలిగిన వన్నది అందరికిని తెలిసినదే.

ఇటీవల అనేక పర్యాయాలు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సేన్ చైనా అనుకూల కమ్యూనిస్టుల విచ్ఛిన్నకర పర్యలను గురించి ప్రకటనలు కావించినారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రములో చైనాఅనుకూలకమ్యూనిస్టులు అనుసరించుచున్న దేశద్రోహకర కార్యక్రమాలను నిరూపించడానికి తమవద్ద తగినంత సాక్ష్యములకలదని శ్రీ సేన్ స్పష్టము చేసినారు. డార్జిలింగ్ తదితర సరిహద్దు పట్టణాలయందు చైనా లాబీ దేశద్రోహకర చర్యలు ఉద్ధృతముగా జరుగుచున్నట్లు అనేక ఆధారాలు కనిపించుచున్నవి; రెండు మూడు నెలల క్రిందట అప్పటి దేశ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహద్దురు శాస్త్రి యిదే విషయాన్ని గురించి హెచ్చరించినారు. చైనా లాబీని గురించి మాట్లాడుతున్నప్పుడు మనము మాస్కోలాబీని మరచి పోవడానికి వీలులేదు; యీ రెండుగూడ ఒకేఒక విషగర్భము నుండి జనించిన అనాకారపు కవలలని చెప్పవలెను. ఈ రెండింటికి భేదాలు చాలతక్కువ; ఒకటి మాస్కో ప్రయోజనాల కొరకు నడుము బిగించినచో మరొకటి పెకింగ్ ప్రయోజనాల కొరకు కంకణము ధరించినది; అంతే తేడా. దేశ ద్రోహకరమైన కార్యక్రమాల విషయములో మాస్కోలాబీ, చైనాలాబీ రెండును చేయిచేయి కలుపుకొని పనిచేయగల వనుటలో యెంత మాత్రమును సందేహము లేదు భారత కామరేడులలో ఉన్నవి రెండే రెండు వర్గాలు; ఒకటి మాస్కోలాబీ, మరొకటి చైనా లాబీ; ఇండియాలాబీ అసలే లేనందుకు మనము ఆశ్చర్యపడనక్కరలేదు.

భారత కామరేడులలోని రెండు లాబీలు అంతర్గతముగా ఒకదానితో మరొకటి ముష్టియుద్ధము జరుపుకొనుచున్నప్పటికిని దేశానికి వ్యతిరేకముగా మాత్రము రెండును ఒకేగొంతుకతో నినాదాలను పల్లించుచున్నవి. కొనఊపిరితోనున్న తమపార్టీకి కొత్త జీవము పోయడానికి, గడచిన సంవత్సరము యేర్పడిన చెరగరాని మచ్చకు రంగులు పులమడానికి భారత కామరేడులు పలు యాతనలు పడుతున్నారు; మొన్నటి ఢిల్లీ యాత్రను, రేపు జరుపుదామనుకొనుచున్న మరొకఉద్యమాన్ని యిందుకు నిదర్శనముగా ఉదాహరించ వచ్చును. ఇప్పుడు ఇండియాలోని చైనా లాబీ పెకింగు పాలకులకు చేయవలసిన ముఖ్యమైన సేవా కార్యము ఒక్కటే ఒక్కటి; అది మనదేశపు రక్షణ సన్నాహాలను భగ్నము చేయడము మన దేశనాయకుల ప్రజల దృష్టిని మరొకవైపునకు మళ్ళించడము ఇదే ఉద్దేశ్యముతో భారత కామరేడులు తమ కార్యక్రమాలను రూపొందించుకొనుచున్నారు ప్రస్తుతానికి మనదేశపు మాస్కోలాబీకి చైనాలాబీకి మధ్య తాత్కాలిక "యుద్ధవిరమణ" సంధి కుదిరినట్లు కనిపించుచున్నది, మన దేశము నుండి మాస్కోవరకు మాత్రమే ప్రయాణము చేయడానికి వెళ్ళిన ఒక భారతకామరేడు అక్కడినుండి అక్రమముగా పెకింగుకు అంతర్ధానమయినట్లు పత్రికావార్తల వలన తెలియుచున్నది; యీ అంతర్ధాన గాథ యేమిటో వేచి చూడవలసియున్నది మొత్తానికి యీ కామరేడు తిరిగి మాస్కోలోనే ప్రత్యక్షము కాగలడనుటలో యెంతమాత్రమును సందేహము లేదు. చైనా లాబీ జరుపుచున్న యీ చర్యలన్నిటిని గమనించినప్పుడు భారతప్రభుత్వము చాలా మెలకువతో మెలగవలసిన అవసరము యేర్పడినదని చెప్పక తప్పదు.

మీర్పురా హత్య కేసులో మరొక వ్యక్తి అరెస్టు

హైదరాబాదు, సెప్టెం 19

ఆగస్టు నెలలో 20వ తేదీన దబీర్పురా ప్రాంతములో కత్తులతో పొడిచి మొయిన్ అను వ్యక్తి హత్యచేయబడిన కేసు సందర్భంగా మహ్మద్ అబ్దుల్ రసూల్ అనునాతనిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టుతో ఇప్పటికి ఈ కేసు సందర్భముగా ముగురు నిర్బంధింపబడ్డారు.

నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టుల అభివృద్ధి: కలెక్టరు వివరణ

(మా విలేఖరి)

నల్గొండ, సెప్టెం 19

నల్గొండ జిల్లా కలెక్టరు, శ్రీ కె.బి. లాల్ రూ. 2½ కోట్ల వ్యయంతో మూసీ ప్రాజెక్టు పూర్తయినట్లు వర్తమాన సంవత్సరంలో 33,028 ఎకరాల భూమి ప్రాజెక్టు క్రింద అభివృద్ధిలోనికి వచ్చినట్లు తెలియచేశారు. అంచనా ప్రకారం 58,000 ఎకరాల భూమి సాగుబడి లోనికి రావలసి యుండెను. ప్రాజెక్టు క్రింద మునిగిన గ్రామాల ప్రజలకు తిరిగి నివాసస్థలము చూపించబడినదనియు, రు 36,200 కూడా ఈ సంవత్సరానికి సమకూర్చబడినవని తెలియచేశారు.

నల్లగొండ జిల్లాలో నిర్మాణంలో ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి అయేనాటికి ప్రాజెక్టువలన జిల్లాలోని 3.28 లక్షల యెకరాల భూమి సాగులోనికి వచ్చే అవకాశం కలదని జిల్లా కలెక్టరు పేర్కొన్నారు.

శ్రీ కె. బి. లాల్ వేములూరి ప్రాజెక్టు విషయం పేర్కొంటూ హుజూర్‌నగర్ తాలూకాలోని 12 లక్షల వ్యయంతో వేములూరు ప్రాజెక్టు కట్టబడి 1,700 ఎకరాలకు నీటి పారుదల జరుగుచున్నట్లు తెలియచేశారు.

డిండి ప్రాజెక్టు క్రింద 12,000 యెకరాలకు, భీమనపల్లి ప్రాజెక్టుక్రింద 1,050 యెకరాలకు నీటి పారుదల జరుగుచూ అభివృద్ధిలోనికి తేబడినట్లు కూడా కలెక్టరు పేర్కొన్నారు.

రైతులకు దీర్ఘకాల ఋణాలు

ఆయకట్టు అదనముగా అభ్యున్నతి పరచడానికిగాను రైతులకు సహకార శాఖవారు రు. 24 లక్షలు దీర్ఘకాల పథకం క్రింద ఋణాలు ఇవ్వడానికి నిశ్చయించినట్లుగా తెలుస్తున్నది.

మునుగోడు పంచాయతీ సమితిలోని బంగారిగడ్డ గ్రామంలో, పోడాంగిపర్తి గ్రామంలో రెండు గీత పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పాటు చేశారు. పలివెల గ్రామంతో ఒక ప్రాంతీయ రేడియో గోష్ఠి కార్యక్రమం ఆచరణలోనికి తేబడింది.

జిల్లాలో పాలిటెక్నిక్ కళాశాల

నల్లగొండ కలెక్టర్ శ్రీ కె. బి. లాల్ అధ్యక్షతలో జిల్లా ఎంప్లాయిమెంట్ కమిటీ సమావేశమయింది. నల్లగొండ ప్రాంతంలో ఒక పాలిటెక్నిక్ కళాశాల స్థాపనకు తీర్మానించింది. నల్లగొండ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీ పరమేశ్వరమ్ జిల్లాలోని ఉద్యోగ పరిస్థితి సమీక్షించారు. సాంకేతిక పదవులలో ఉద్యోగ కొరత యేర్పడినదన్నారు. జులై మాసాంతమువరకు 950 అభ్యర్థులు ఉద్యోగాలు పొందినారు. 5145 అభ్యర్థులు ఉద్యోగాలకై తమ పేర్లను నమోదు చేయించియున్నారు.

సూర్యాపేట సమితిలో రక్షణ బ్యాంకుల కృషి

సూర్యాపేట పంచాయతీ సమితిలోని ఎడ్లపల్లి, ఇమ్మాపేట గ్రామాల రక్షణ బ్యాంకు సభ్యులు తమ గ్రామ పాఠశాల భవనాలచుట్టూగా తుప్పుత్రవ్వగా వీరు రు. 250 పని పూర్తి చేసినట్లు అంచనా వేయబడినది. అన్నారం అలీపురం కాసరబాద్ రక్షణ బ్యాంకు సభ్యులు 5 వేల రూ. విలువగల చిన్న నీటి వనరుల నిర్మాణాన్ని పూర్తి చేశారు. అన్నారం బ్యాంకు సభ్యులు 4.500 రు. పాఠశాలకు విరాళాలు సేకరించినారు.

చింతపల్లి పంచాయతీ సమితిలో ఒక ప్రత్యేక వ్యవసాయాభివృద్ధి పథకం ఆచరణలోకి తేబడినది. గత జులై వరకు 482 మందుల మేలురకం విత్తనాలు 209 మందులకు రసాయనిక ఎరువులు రైతులకు ఇవ్వబడినవి. 2185 వ్యవసాయ పనిముట్లకు టోకెనులు వేయబడినవి.

పారిశ్రామిక వాటిక

గ్రామీణ పరిశ్రమల నిర్వాహక సంఘం శ్రీ వెంకటనారాయణ (నల్లగొండ మున్సిపాలిటీ అధ్యక్షులు) అధ్యక్షతలో సమావేశమయింది. సమావేశములో 1963-64 సంవత్సర బడ్జెట్ ఆమోదించబడి ది. ఆలేరులో గ్రామీణ పారిశ్రామిక వాటిక ఏర్పాటుకు సిఫారసు చేయబడింది.

మోతుకూరు పంచాయతీ సమితి

మోతుకూరు సమితిలో వేల్పూది, చేర్యాల గ్రామాల పంచాయతీలు నూటికి నూరుశాతం పన్నులు వసూలు చేశారు. ఈ ఆదాయాన్ని గ్రామీణ అభివృద్ధికి వినియోగించుకుంటున్నారు.

సాంగ్లీలో రేడియో కేంద్రం

అక్టోబరు 6 న ప్రారంభోత్సవం

పూనా, సెప్టెం 19

సాంగ్లీలో పూనా రేడియో కేంద్రానికి అనుబంధంగా ఒక కొత్త రేడియం వేవ్ ట్రాన్స్‌మిటర్ అక్టోబరు 6 న మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్‌చే ప్రారంభించబడనున్నది. ఈ సాంగ్లీ కేంద్రం 240 మీటర్ల (1250 కిలో సైకిల్స్) పయి వినవచ్చు.

సాంగ్లీ రేడియో కేంద్రం ఇటీవల ప్రారంభిస్తున్న ఆగ్నిలరీ కేంద్రాల్లో 8 వది.

నిర్బంధితుల్ని కాపాడిన మలేషియా ప్రధాని

కౌలాలంపూర్, సెప్టెం 19

మలేషియా ప్రదర్శకులు మాజీ ఇండోనీషియా రాయబారి గృహాన్ని స్వాధీన పరుచుకొని అందులో ఉన్న ఒక ఇండోనీషియా అధికారిని ఇద్దరు స్థానిక ఉద్యోగులను నిర్బంధించివారితో పాటు ఇంటికి నిప్పుపెట్టి దగలమని ప్రకటించగా మలేషియా ప్రధాని టంకు అబ్దుల్ రహమాన్ క్షణంగా వచ్చి ప్రదర్శకులతోమాట్లాడి వారు బంధింపబడినవారిని సురక్షితంగావిడిపించాడు.

నిర్బంధింపబడినవారి రక్షణార్థము టంకుకారులో ఇండోనీషియా రాయబారి నివసించిన గృహానికి వచ్చాడు. ప్రదర్శకులు అతి ఉత్సాహంతో ఆయనను ఇంటిలోనికి తీసుకుపోయారు. తరువాత ఆయన ప్రదర్శకులకు నచ్చజెప్పి నిర్బంధితుల్ని విడిపించాడు.

ఇండోనీషియా రాయబారి లెఫ్టినెంట్ జనరల్ జి. పి. హెచ్. జతీ జనూమోగతవారమే ఇండోనీషియా ప్రభుత్వం పిలుపుపై వెళ్ళిపోయారు; ఆతని భార్య రాయబార కార్యాలయంలో పనిచేసేవారి భార్యలు మరి 94 మంది పిల్లలు కలిసి గతరాత్రి వెళ్ళిపోయారు.

త్రిపురా నుండి దండకారణ్యప్రాంతానికి కాందిశీకుల మార్పు

కరీంగంజ్, సెప్టెం 19

తూర్పు పాకిస్థాన్ నుండి వలసవచ్చి త్రిపురాలో తలదాచుకున్న కాందిశీకులలో మొదటి జట్టు 797 మంది ఒక ప్రత్యేక రైలులో నిన్న ఉదయము దండకారణ్య ప్రాంతానికి రైలు దేరి వెళ్ళారు.

గత మూడు మాసాల్లో తూర్పు పాకిస్థాన్‌లోని సిల్హెట్ నుండి 25 వేల మంది త్రిపురాలో ప్రవేశించారు. త్రిపురా ప్రభుత్వ సూచనలను అనుసరించి కేంద్ర ప్రభుత్వం వారికి దండకారణ్య ప్రాంతంలో పునరావాసము కల్పించడానికి నిర్ణయించింది.

రెండో జట్టు కాందిశీకులు సెప్టెంబరు 6 న, మూడోజట్టు అక్టోబరు 6 న దండకారణ్యానికి రైలు దేరుతారు.

బ్రిటిష్ దౌత్య సిబ్బందిపై ఇండోనీషియన్ల హింసాకాండ

జకార్తా, సెప్టెం 19

వేలాది ఉద్రిక్తులయిన ఇండోనీషియన్ ప్రజలు బ్రిటిష్ దౌత్య కార్యాలయంమీద దాడిచేసి దానిని తగులపెట్టారు. బ్రిటిష్ రాయబారిమీద ఆతని సిబ్బందిమీద రాళ్లురువ్వారు. జకార్తా వీధుల్లో విన్యాసాలు జరిపి బ్రిటిష్ వారి గృహాలను, కార్లను ధ్వంసము చేశారు.

వేలాది ఇండోనీషియన్‌లు ఉద్రిక్తులై ఈ హింసా చర్యలకు పూనుకోగా కేవలం ఒకడజను మంది పోలీసులు సాయుధులై వారిని అడ్డడానికి ప్రయత్నాలు చేశారు.

119సంవత్సరాల నుండి పనిచేస్తున్న బ్రిటిష్ క్రికెట్ క్లబ్ కూడా నాశనం చేయబడింది. క్రికెట్ ఆటఆడే పదేశములతో తత్వి ప్రదర్శకులు కనిపిస్తున్నట్లు ప్రవర్తించారు.

కమ్యూనిస్టుపార్టీతో జోసెఫ్ ముందస్సే తెగతెంపులు

తిరుచూరు, సెప్టెం 19

కేరళలో కమ్యూనిస్టులు ప్రభుత్వాన్ని నిర్వహించినప్పుడు విద్యామంత్రిగా పనిచేసిన జోసెఫ్ ముందస్సే తాను కమ్యూనిస్టు ఉద్యమంతో అన్ని విధాలా సంబంధాలు వదులుకున్నానని ప్రకటించాడు.

పాలిటికేరియన్ దృక్పథంగల కమ్యూనిస్టు ఉద్యమంవల్ల లాభం ఉంటుందని తానెప్పుడూ భావించలేదని ముందస్సే విలేఖరులతో అన్నాడు.

హైద్రాబాద్-నాగపూర్‌ల మధ్య సరాసరి ప్యాసింజరు రైలు ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెం 19

సెంట్రల్ రైల్వే మాండలిక సలహా సంఘం నిన్న ఉదయం రైల్వేజనరల్ మేనేజర్ శ్రీ రతన్‌లాల్ అధ్యక్షతన సమావేశమైంది.

అక్టోబర్ ఒకటవ తేదీనుంచి భూసావాల్-నాగపూర్‌లమధ్యఒకఅదనపు ప్రయాణికుల రైలును,న్యూఢిల్లీ-ఫతేదాబాద్‌లమధ్య ఒక ప్యాసింజర్ షటిల్ రైలును నడుపనున్నట్టు శ్రీ రతన్‌లాల్ సభ్యులకు స్వాగతం చెపుతూ తెలిపారు.

హైదరాబాదు-నాగపూర్‌ల మధ్య ఒకసరాసరి రైలును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలియచేశారాయన.

భోపాల్-బిలాస్‌పూరుల మధ్య బీనా,కాట్నీలగుండాఫాస్టుప్యాసింజరు రైలును ఏర్పాటు చేస్తున్నామని కూడా తెలిపారు. దాదర్, ఫీగ్వాల్ స్టేషన్‌లో కొన్ని ముఖ్యమైన మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ఆపడానికి కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.

రాయచూర్‌నుంచివచ్చి, సికింద్రాబాదు వెళ్ళేప్రయాణికుల సౌకర్యార్థం రాత్రిరైళ్ళు నడపటానికి వీలుగా పూనా-రాయచూరు, పూనా-సికింద్రాబాదు స్టేషన్‌లలో మార్పులు చేస్తున్నామని శ్రీ రతన్‌లాల్ తెలిపారు.

అసభ్యకరమైన పత్రికలపై చర్యలు

కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ సంప్రదింపుల సంఘం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

అపవాదులు వేస్తూ, అసభ్యకరమైన వ్రాతలు వ్రాసే పత్రికలపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని పార్లమెంటుసభ్యులు సూచించారు. అట్టి పత్రికలకు న్యూస్‌ప్రింటు కోటాలూ, ప్రభుత్వ ప్రకటనలూ చాలావరకూ తగ్గించాలని కూడా వారు సూచించారు.

ఈమధ్య జరిగిన కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖ తాలూకు ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం సమావేశానికి ఆ శాఖ మంత్రి, శ్రీసత్యనారాయణ్ సిన్హా అధ్యక్షత వహించారు. ప్రభుత్వం ఆపరిస్థితినిగమనించిందనీ, దేశంలో అట్టి అసభ్య పత్రికల ప్రచారాన్ని అరికట్టే బాధ్యత ప్రభుత్వం మీదా, సమాజంమీదా ఉందనీ ఆయన అన్నారు.

జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా, సర్క్యులేషను చాలా ఎక్కువగా పెరిగిన దేశ భాషా పత్రికలకు పెచ్చు మొత్తంలో న్యూస్‌ప్రింటును కేటాయించాలనీ, వాటికి పెచ్చుగా ప్రకటనలివ్వాలనీ యీసంఘ సభ్యులు ఏకగ్రీవంగా సిఫారసు చేశారు. దేశ భాషాపత్రికలూ, తక్కువ సర్క్యులేషను లేదా పెచ్చు సర్క్యులేషనుగల పత్రికలూ అన్న భేదం లేకుండానే అన్ని వార్తా పత్రికలకూ న్యూస్ ప్రింటు కోటా మంజూరు చేయబడుతోందని శ్రీ-సిన్హా అన్నారు. అయితే, దేశ భాషా పత్రికలలో పెచ్చు భాగమయిన చిన్నతరహా మధ్య తరహా వార్తా పత్రికలకు కొన్ని ప్రత్యేక సౌకర్యాలు చూపబడుతున్నాయని ఆయన తెలియజేశారు. జిల్లా కేంద్రానుంచి వెలువడే చిన్న తరహా, మధ్యతరహా పత్రికల న్యూస్‌ప్రింటు కోటా సాధారణంగా 100టన్నుల కన్న తక్కువ అని ఆయన అన్నారు. వాటి అవసరాలకు దిగుమతి చేయబడిన న్యూస్ ప్రింటునే పూర్తిగా కేటాయించడమవుతోందనీ, దేశంలో నేపాఫ్యాక్టరీలో తయారవుతున్న న్యూస్‌ప్రింటు కంటే అది చవుకనీ ఆయన తెలియజేశారు.

చిన్న పత్రికలకు ప్రకటనలిచ్చే విషయంలో ప్రకటనల, దృశ్య ప్రచారశాఖ డైరెక్టరు ఒక నిర్దుష్టమైన విధానాన్ని అనుసరిస్తున్నారనీ, దేశభాషా పత్రికలకు పెచ్చుగా ప్రకటనలిస్తూ ప్రోత్సహిస్తున్నారనీ శ్రీసిన్హా చెప్పారు.

ప్రభుత్వ ప్రముఖ ప్రకటనలు 1954-55లో 291భారతీయ భాషా పత్రికలకివ్వగా 1962-63లో వాటి సంఖ్య 809కి పెరిగిందని ఆయన వివరించారు.

అలాగే, వర్గీకృత ప్రకటనలు 1955-56లో 136భారతీయ భాషా పత్రికలకివ్వగా 1962-63లో 268 భారతీయ భాషా పత్రికలకిచ్చారు.

తక్కువ సర్క్యులేషనుగలపత్రికలకు కూడా యితోధికంగా ప్రభుత్వ ప్రకటనలిస్తున్నారు.

"సంపద్ సమీక్ష", "టుడే ఇన్ పార్లమెంట్" అనే కార్యక్రమాలను ఆకాశవాణి ద్వారా ప్రసారం చేయాలన్న సూచనను పరిశీలిస్తానని మంత్రి మాట యిచ్చారు.

హిందీ వాడుక భాష కాని ప్రాంతాలలోని ఆకాశవాణి కేంద్రాలు కూడా హిందీ వార్తా ప్రసారాలనూ, యితర హిందీ కార్యక్రమాలనూ ప్రసారం చేస్తున్నాయనీ, హిందీ వాడుక భాషగాగల ప్రాంతాలలోని ఆకాశవాణి కేంద్రాలు ఉత్తమ హిందీసాహిత్య కార్యక్రమాలనూ, రకరకాల యితర కార్యక్రమాలనూ ప్రసారం చేస్తున్నాయని మంత్రి అన్నారు.

ఒక కేంద్రం కార్యక్రమాలను మరొక కేంద్రం భాషాంతరీకరించి ప్రసారం చేసేందుకు యిదివరకటివలె ఇంగ్లీషుగాక యిప్పుడు హిందీ భాష వాడుక చేయబడుతోందనీ, యిదిముఖ్యమైన మార్పుఅనీ శ్రీ-సిన్హా అన్నారు.

ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో నిర్వహణ, అత్యవసర పరిస్థితి సందర్భంగా, ప్రచురణలశాఖ వెలువరించిన కరపత్రాలూ, ఆకాశవాణి భాషా విధానం, ఆకాశవాణి కళాకారుల పని పరిస్థితులు-యీఅంశాలపై కూడా యీ సమావేశంలో చర్చ జరిగింది.

అత్యవసర పరిస్థితి వివిధ అంశాలపై ఇంగ్లీషులోనూ, హిందీలోనూ, 11ప్రాంతీయ భాషలలోనూ ప్రచురణలశాఖ యింతవరకూ 21 కరపత్రాలను వెలువరించింది. వీటి తాలూకు మొత్తం 30లక్షల ప్రతులను దేశంలో పంపిణీ చేశారు. "చైనీస్ బిహేవియల్ ఆఫ్ ఇండియా" అన్న ఇంగ్లీషు కరపత్రం తాలూకు సుమారు 40వేల ప్రతులను విదేశాలలో పంపిణీచేశారు. ప్రాంతీయ భాషలలో యింకా పెచ్చుగా కరపత్రాలను వెలువరించాలని యీ సంఘ సభ్యులు సూచించారు.

కలకత్తాలో బ్యాంకు ఉద్యోగుల అరెస్టులు

లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కె. వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 19

కలకత్తాలో ఈనెల 12వ తేదీవరకు రిజర్వు బ్యాంకుకు చెందిన 10 మంది ఉద్యోగులు సేవింగ్ అండ్ గ్రిన్ బ్యాంకుకు చెందిన 7 గురు ఉద్యోగులు అరెస్టయినట్లు నిన్న లోకసభలో ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చెప్పారు.

విదేశాలకు ఉన్నతవైద్య విద్యకై వెళ్ళే విద్యార్థులకు విదేశీ మారక ద్రవ్యం మంజూరు చేసే దరఖాస్తుల విషయంలో మోసంచేసి ధనం స్వాహా చేశారన్న నేరంపై ఈఅరెస్టులు జరిగాయి.

మలయాలోని ఫిలిప్పైన్స్ ప్రతినిధుల ఉపసంహరణ

మనిలా, సెప్టెం 19

మలేషియా దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకున్న కారణముగా ఫిలిప్పైన్స్ ప్రభుత్వం "మలయా"లోని తన దౌత్య, రాయబార కార్యాలయ ప్రతినిధులను ఉపసంహరించుకుంది.

పిల్లు, ఉత్తమ ఉపాధ్యాయునికి అడ్వాన్సు ఇంక్రిమెంట్ యివ్వగలమని చైర్మన్ తెలిపారు.

పథకాలోపాధ్యాయులకు "రిఫరేషన్ క్యాంపులు" నిర్వహించుటకు శ్రీ భోజిరెడ్డి సమ్మతించారు. రాష్ట్రములో అశ్వంతముగ వెనుకబడియున్న హైదరాబాదు జిల్లాలో గ్రామాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక అలవెన్సు నిప్పించుటకు తగుకృషి చేయగలమని పరిషత్ చైర్మన్ హామీయిచ్చారు.

ప్రతిఏ వత్సరము ఉపాధ్యాయులు తమ పిల్లలను పాఠశాలలలో ప్రవేశపెట్టేకాలంలో ఆర్థిక యిబ్బందులకు గురియగుచుండుటచే పండుగలకు మంజూరుచేసే "లోను"వంటి అప్పును మంజూరుచేయుమని కోరారు. పెక్కు సమితులలో మెట్రిక్యులేటు ఉపాధ్యాయులకు లభింపవలసిన రూ 65-95 గ్రేడులను మంజూరు చేయవలసిందిగా సమితులకు ఆదేశమిస్తామని జిల్లా పరిషత్తు అధ్యక్షులు ప్రకటించారు.

అర్హులైన ఉపాధ్యాయులందరికి ప్రమోషనులిస్తామనియు, సీనియర్ ఉపాధ్యాయులకు నగరముదగ్గర పనిచేసే అవకాశమిస్తామనియు, ఉత్తమ హెచ్. ఎస్. సి. ఫలితములకు రోలింగ్

హిందీలో ఉన్నత విద్యాధ్యయనం

స్కూలరు పిల్లలకు భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెం 19

1963-64 వ సంవత్సరములో హిందీలో ఉన్నత విద్యఅభ్యసించే నిమిత్తం హిందీ మాట్లాడని రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు 220 స్కాలర్ పిల్లలు ఇవ్వాలని భారత ప్రభుత్వం తలపెట్టిందని నిన్న లోకసభలో శ్రీ ఇ. మధుసూదనరావు అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర విద్యా మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ సమాధానం ఇస్తూ తెలియచేశారు.

ఆయా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పిల్లకిక్ తేటాయించిన కోటా ప్రకారం అభ్యర్థులకు ఈ స్కాలరు పిల్లలు ఇచ్చే విషయం పరిశీలించబడుతుందనీ, ప్రభుత్వ ఉద్యోగాలలోనుండి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిఫార్సు చేసే పేర అభ్యర్థులకుముందు పాధాన్యం ఇస్తాంనీ, ఇతరుల విషయములో వారివారి విద్యార్థులతలనుబట్టి ఈ స్కాలరు పిల్లలు ఇచ్చే విషయము నిర్ణయించడం జరుగుతుందని కూడా కేంద్ర మంత్రి ఈ సందర్భంగా తెలియచేశారు.

జిల్లాపరిషత్తు టీచర్లకు గ్రామీణ అలవెన్సు

ఇప్పించడానికి తగు కృషి చేయగలమని అధ్యక్షులు శ్రీ భోజిరెడ్డి హామీ

హైదరాబాదు, స

కృత్రిమకాంతితో మొక్కలపై పరిశోధనలు

అధికాహారోత్పత్తికి వింతప్రయోగాలు

స్టట్‌గార్ట్, సెప్టెం 19

మొక్కల పెరుగుదలకు "నీరు, గాలి, ఎరువులు" అవసరమని ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. అయితే పైచెప్పిన వాటితో పాటు కాంతిగూడా ముఖ్యమని సామాన్యంగా ఎవరూ చెప్పరు. కారణం. మొక్కలు పెరగటానికి కాంతి ముఖ్యమని ప్రత్యేకంగా పేర్కొనక్కరలేదని వారి అభిప్రాయము.

వృక్ష శాస్త్రవేత్తలకు కొంతకాలముగా కాంతి ప్రముఖ విషయమూ, విశేషమూ అయింది. కృత్రిమ కాంతితో. మొక్కలు వేగంగా పెరిగేట్లు చేయటం.పూలు పూయించి కాయలు గాసేట్లు చేయటం—సాధ్యమని వారు తలచి, పరిశోధనలకు పూనుకున్నారు. దేశంలో రకరకాల విద్యుద్దీపాలను భారీ ఎత్తున ఉత్పత్తిచేసే ఒక ప్రముఖ సంస్థ ఆవృక్ష శాస్త్రవేత్తలకు అండగా నిలచింది.

నీటిని. బొగ్గుపులుసు వాయువును గ్రహించి, వాటి నుండి "పూర్కిక్టోజ్"ను తయారు చేసుకోటానికి ప్రతి ఆకుకూ కాంతి ముఖ్యం. వృక్షంలో జరిగే అంతర్‌రసాయనిక కార్యక్రమానికి ఇదే తొలిదశ. అయితే చెట్టును చెట్టు కొమ్మలను పరీక్షగా చూసినవారికి, బెరడు అడుగున అనూహ్యమైన రసాయనిక యంత్రాంగం పని చేస్తున్నదని తెలియదు. ఎన్నో ప్రయోగాలనంతరం తెలుసుకున్న శాస్త్రజ్ఞులు ఈరసాయనిక సంవిధానాన్ని ఫొటొసింథసిస్ (కిరణజన్య సంయోగము)అని అన్నారు. అయితే అదియెలా జరుగుతున్నది, దాని అసలు రహస్యమేమిటి అనే వివరాలు మాత్రం అభిప్రాయ భేదాలతో పరిశోధనలో వున్నాయి. ఈపరిశోధనలే వృక్ష శాస్త్రజ్ఞులకు మరో క్రొత్త సిద్ధాంతాన్ని రూపొందించటానికి, ప్రయోగాలు జరపటానికి దోహదమయ్యాయి, కృత్రిమ కాంతితో మొక్కలను త్వరగా పెరిగేట్లు చేయగలమనే శాస్త్రజ్ఞులకు నమ్మకం కల్గింది.

మొక్క పెరగటానికి కాంతి ఎంతో బాధ్యతవహిస్తుందని తెలుసుకున్నాము. ఉదాః లఘుతరంగాలైన నీలము, ఊదా, కాంతి కిరణాలు చెట్టునుపైకి పెరగకుండా నిరోధిస్తాయి. కాని ఇవి చెట్టు అటుఇటు అడ్డంగా వ్యాప్తిచెందటానికి సహకరిస్తాయి. అందుకే ఉన్నత పర్వత పంక్తులపైన పెరిగే చెట్టు చేమలు తమ కొమ్మలను అటుఇటు పెంచి విస్తరించుతాయి గాని సూటిగా పెరగవు. ఇకదీర్ఘతరంగాలైన రక్తవర్ణపు కాంతి కిరణాలు చెట్టు నిలువుగా పెరగటానికి తోడ్పడుతాయి.

ప్రతి చెట్టుకూ, మొక్కకూ రోజుకు "ఇంత కాంతి" కావాలనే సిద్ధాంతం గూడా వుంది. కొన్ని రకాల పూల మొక్కలకు, చెరకు పంటకు, పప్పు ధాన్యాలకు, బీటు దుంపలకు, అకు కూరలకు 24గంటల్లోనూ 12గంటల కాంతి అవసరం. అప్పుడే అవి పూలు దాల్చగలవు, ఫలించగలవు. కొన్ని తరగతుల మొక్కలు చీకట్లోగాని పెరగవు, రాత్రిళ్ళుగాని పూలు బూయవు. కారణంగా కొందరు తోటల యజమానులు ఇటువంటి మొక్కలకు కృత్రిమ వాతావరణాన్ని సృష్టించి. అనగా పగలును రాత్రిగా చేసి, పూలు బూయించి కృతకత్యులయ్యారు. ఈపద్ధతి వలన ప్రత్యేక ఋతువుల్లో మాత్రమే పూలుబూసే మొక్కలచేత, ఋతుధర్మాన్ని తప్పించి, ఏఋతువులోనైనా పూలు బూయించవచ్చు. ఇటీవల నోనావర్‌లో జరిగిన 1963ప్రపంచ ఫల, పుష్ప ప్రదర్శనలో ఈసిద్ధాంతం జయప్రదమైంది.

వృక్ష సంతతిపై కృత్రిమ కాంతితో ప్రయోగాలు జేసేముందు శాస్త్రజ్ఞులు కోళ్ళపై జరుగుతున్న ప్రయోగాల్ని, ఫలితాల్ని నిశదంగా పరిశీలించారు. కోళ్ళకు పగజంగా ఆగస్టు మాసం అనుకూలముగా వుంటుంది. ఆ మాసంలోనే అవి అధికంగా పొదుగుతాయి. కారణంగా నిపుణులు వాటికి కృత్రిమ వాతావరణాన్ని కల్పించి, సంవత్సరమంతా ఆగస్టుగా వుండేట్లు చేశారు. అంటే అవి సంవత్సరం పొడుగునా గ్రుడ్లు పెట్టటం, పిల్లలను చేయటం చేస్తూనే వుంటాయి.

వృక్ష సంతతిపై కృత్రిమ కాంతితో శాస్త్రజ్ఞులు జరుపుతున్న ప్రయోగాలు ఇంకా జయప్రదం కాలేదు, గాని, ఒకనాడు ఈ పరిశోధనలు ఫలించి, అధికాహారోత్పత్తికి తోడ్పడుతాయని,తద్వారా ప్రపంచాన్ని క్లిష్ట సమస్యై ఎదుర్కొంటున్న "ఆకలి"ని బాపగల్గుతారనటం ముమ్మాటికి నిజం,

(యు. పి. యస్.)

హిందీయేతరరాష్ట్రాలకు హిందీ పుస్తకాల ఉచిత బహూకరణ

ఏక మొత్తంగా పుస్తకాలు కొనటానికి విద్యా మంత్రిత్వ శాఖ వేసిన పథకం

న్యూఢిల్లీ, సెప్టెం 19

హిందీ మాట్లాడని రాష్ట్రాల యూనియన్ ప్రాంతాలలోనూ పాఠశాలలకూ, కళాశాలలకూ, పబ్లిక్ లైబ్రరీలకూ ఉచిత బహుమతిగా సప్లయ్ చేయటానికి గాను తగిన హిందీ పుస్తకాలను కొనాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆలోచిస్తోంది.

ఇందుకోసం పంపుకొనే పుస్తకాలు చేరవలసిన గడువు అక్టోబరు 15 వరకు పొడిగించారు. హిందీ మాట్లాడని ప్రాంతాలలో హిందీలో ఉత్సాహం కలిగించి ఆ విధంగా హిందీ ప్రచారానికి సహాయము చేయటమే యీ పుస్తకాల బహుమతి లక్ష్యం.

పుస్తకాలు ఈక్రింద వివరించిన విషయాలకు సంబంధించి వుండవచ్చును.

కల్పితకథలు (నవలలు, కథలు) నాటకం, కవిత్వం, వ్యాసాలు, స్కెచ్‌లు, యాత్రలు, జీవిత చరిత్రలు, స్వీయచరిత్రలు, సంస్కృతి చరిత్ర, విజ్ఞానశాస్త్రం, సామాన్య విజ్ఞానం, బాలల పుస్తకాలు.

స్వంత రచనలనే గాకుండా పై విషయాలలో ఎక్కువగా ప్రచారంలో వున్న పుస్తకాల తర్జుమాలనుగూడా పంపవచ్చును.

పుస్తకాలలోని విషయం సులభగ్రాహ్యంగానూ, ఉత్సాహం కలిగించేదిగానూ, విద్యా సంబంధమైన విలువ గలదిగానూ వుండాలి, పిల్లలకు ఆనందం కలిగించేట్టుగా అవి ఆకర్షణీయంగా వుండాలి. పుస్తకం ఖరీదు రూ, 4కు (సామాన్యంగా యిచ్చే డిస్కౌంట్ 25 శాతాన్ని తగ్గించినతర్వాత) మించి వుండరాదు. ఒక్కొక్క ప్రచురణకర్త ఒకవిషయంలో మూడు పుస్తకాలకు మించి పంపరాదు. క్రిందటి మూడు సంవత్సరాలలోను, అంటే 1960 నుంచి 1963 లోపల ఆపుస్తకాలు ప్రచురించబడి వుండాలి.

ఆ పుస్తకాలకు జతపరచి పంపే ఉత్తరంలో పుస్తక విక్రేతలూ, ప్రచురణకర్తలూ, తమపుస్తకాలు ఎన్నికచేయబడినా నాటిని ఏకమొత్తాన (8000 కాపీలు, అంతకు మించి) కొనే సందర్భంలో పుస్తకంమీద ప్రచురించబడిన ధరను తగ్గించి, ఆ తగ్గించిన ధరమీద డిస్కౌంట్ యిస్తారేమో తెలుపాలి.

పుస్తక విక్రేతలూ, ప్రచురణకర్తలూ, హిందీ పుస్తకాలను రెండేసి కాపీల చొప్పున ఈక్రింద వివరించిన వివరాలతో గూడా (రెండు కాపీలతో) శ్రీ రాజేంద్ర నారాయణ్, భారత ప్రభుత్వానికి అండర్ సెక్రటరీ, విద్యామంత్రిత్వ శాఖ, "ఎం"బ్లాక్ న్యూఢిల్లీ అన్న చిరునామాకు (ఆయన పేరట) పంపాలి;—పుస్తకం పేరు, దానిలోని విషయం, ఆ పుస్తకాన్ని పంపిన ప్రచురణ కర్త పేరు, గ్రంథకర్త పేరు, ఆ పుస్తకం ప్రచురించబడిన సంవత్సరం, ఆ పుస్తకంపైన వున్న ధర, ముద్రించబడిన ధరలో తగ్గించిన మొత్తం, తగ్గించిన ధరపైన యివ్వదలచిన డిస్కౌంటు.

పాము విషం సేకరణ

మాస్కో, సెప్టెం 19

పాముల వేటగాళ్ళ కారును సులువుగా పోల్చుకోవచ్చును కారు అద్దం మీద పాము బొమ్మ చిత్రించబడి ఉంది. ఇటువంటి ఒకకారు యజమాని ఆర్కాడినేద్యాల్కోన్‌ను కలుసుకోగా "మేమిసారి పట్టినన్ని పాములు ఇదివరకెన్నడూ పట్టుకోలేదు. ఒక ప్రాంతంలో మాకు 2500 పాములు దొరికాయి" అని తెలిపాడు.

తాల్లిన్ ఔషధ కర్మాగారం నుండి, సోవియట్ జూకేంద్రపు కిర్గిజ్ శాఖకు ఒక లేఖ వచ్చింది. ఈ కర్మాగారం "విప్రాసిన్" అనే కొత్త మందు తయారు చేయడం ప్రారంభించింది. ఇది స్టెప్టీవైపర్ అనే జాతి పాము విషంనుండి తయారవుతుంది. 1963లో యీ కర్మాగారానికి యీ విషం 250 గ్రాములు అవసరము.ది. అందుకు దాదాపు పది వేల పాములను పట్టుకోవలసివుంటుంది.

స్టెప్టీవైపర్ మొద్దులాగ కనిపిస్తుంది కాని చాల జిత్తులమారి; అతి జాగ్రత్తగా వుంటుంది, మెరుపులాగ వేగంగా పరిగెడుతుంది. ఉజ్బెకిస్తాన్, కిర్గిజియాలలో ఈ జాతి పాములు లేవు. కజకస్తాన్ బయళ్ళలోనే ఇంకా వున్నాయి. కాని వాటి పుట్టలను కనుగొనడమెలాగ?

కిర్గిజ్ జూ కేంద్రం శాఖ విజ్ఞప్తి చేయగా పాములను పట్టుకునే కొంతమంది ఉజ్బెక్ ఔత్సాహికులు వాటిని అన్వేషించడానికి నిశ్చయించుకున్నారు. కజక్‌స్తాన్‌లో గొర్రెల మందలు పెంచే పేదు క్షేత్రాలలో "మీ గొర్రెలను పాములు కరుస్తున్నాయా?" అని దర్యాప్తులుచేశారు.

టుర్జెన్ ప్రభుత్వ క్షేత్రానికి సంబంధించిన ఒక పశువైద్యుడు, వసతశాలలో తమ మందలో నూరు నూటయేడై గొర్రెలు పాము కాటువల్ల చచ్చిపోతూవుంటాయనీ, తమకు తోడ్పడవలసిందనీ అన్నాడు.

స్కౌట్ల బృంద మొకటి యీ క్షేత్రానికివెళ్ళింది. గడ్డిబయళ్ళనిండా పాములున్నాయనీ, ఏప్రిల్ 26 వ తేదీన తాము 88 పాములను పట్టుకున్నామనీ స్కౌట్లు తెలియజేశారు. పాములను పట్టేందుకు శాస్త్రెంట్ నుండి ఆరుగురు వచ్చారు. 6 వారాలలో పది చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో వారు 900 వైపర్లనూ; 200 కాపర్ హెడ్స్‌నూ పట్టుకున్నారు. రెండున్నర మాసాలలో మొత్తం 2500 పాములు పట్టుకున్నారు.

పాములను పట్టేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలనీ లేకపోతే అవి కాటేస్తాయనీ, వైపర్‌గాని, కాపర్ హెడ్‌గాని కాటువేస్తే ప్రాణహాని సంభవిస్తుందనీ నెద్యాల్కోవు చెప్పేరు. పాములను చంపడం సులభమే కాని దానిని బతికుంటూవుండగానే, అది విషం కక్కేయకుండా పట్టుకోవాలి.

ఈ బృందంలో పాములను పట్టుకోవడం వృత్తిగావున్నవాడు అనటోలీ చెర్‌స్కీ ఒక్కడే. తక్కిన వారంతా ఔత్సాహికులు. పాములను పట్టడం నిజంగా హుషారైన క్రీడ అని చెప్పవచ్చును.

'బాక్సింగ్' ఆరోగ్యానికి హానికరమా?

క్రీడా వైద్య సమాఖ్య సభ్యులూ, బాక్సింగ్ క్రీడాకారులూ, బాక్సింగ్ (ముష్టి యుద్ధం) ఆరోగ్యానికి హానికరమా? అనే విషయం గురించి చర్చించి, సరియైన శిక్షణ, వైద్యుల పర్యవేక్షణవున్నట్లయితే బాక్సింగు శారీరకాభివృద్ధికి తోడ్పడి, దారుఢ్యాన్ని కలుగజేస్తుందనే అభిప్రాయానికి వచ్చారు.

ఒకప్పుడు ప్రఖ్యాతి పొందిన బాక్సింగ్ ప్రవీణుడూ యిప్పుడు శిక్షకుడూ అయిన కాన్‌స్టంటిన్ గడ్డాపోలోవు నైపుణ్యంతో కూడిన "బాక్సింగ్" ఆరోగ్యాభివృద్ధికితోడ్పడుతుందని అభిప్రాయపడుతున్నారు. నిపుణత లేని అనాగరికమైన బాక్సింగ్ మాత్రం మంచిదికాదు.

క్రీడా వైద్య సమాఖ్య అధ్యక్షుడు ఆచార్య సెర్గీ లెతుసోవు ముష్టియుద్ధం ఆరోగ్యానికి హానికరమని చెప్పడానికి యిప్పటికి తగిన ఆధారాలు లేవని అన్నారు. పైగా ఆరోగ్యదాయకమైన సూత్రాల ననుసరించి శిక్షణ యిచ్చినట్లయితే యీ క్రీడ శరీర దారుఢ్యం పెంపొందిస్తుందని ఆయన అభిప్రాయం.

అయితే బాక్సింగు క్రీడాకారుల ఆరోగ్య రక్షణకు కొన్ని సూచనలు చేయబడ్డాయి. పెద్దవాళ్ళయితే రెండు సార్లు క్రిందపడిపోయేక, చిన్నవాళ్ళయితే ఒకసారి క్రిందపడేక ముష్టియుద్ధాన్ని ఆపివేయాలనీ, దెబ్బతగిలితే ఆట కొనసాగాలో కూడదో డాక్టరే నిర్ణయించాలనీ, 16 ఏళ్ళలోపు వారు శిరస్త్రాణం ధరించాలనీ, 30 ఏళ్ళ వయస్సుదాటిన వారు యీ క్రీడలో పాల్గొనరాదనీ సూచనలు చేయబడ్డాయి. రక్షణ ఎత్తుగడలకూ, ఆట నేర్పుకూ ప్రాముఖ్యమివ్వాలనీ, గట్టి దెబ్బలు కొట్టడాన్ని ప్రోత్సహించరాదనీ కూడా సూచించబడింది.

లండన్‌కు వెళ్ళిన భారత యువజన నాయకుల బృందం ఇది: (ఎడమనుండి కుడికి) ఎల్. సి. సి. విద్యాకమిటీ ఉపాధ్యక్షుడు జేమ్స్ యంగ్, రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు హరదేవజోషి, లిస్టర్ సతి, పేట్లాండు తాలూకా పంచాయత్ అధ్యక్షుడు ఇందుభాయి చతుర్ భాయి పటేల్, బ్రిజ్ మోహన్‌లు.

వైద్యశాస్త్రంలో గణక యంత్రాలు!

డాక్టరు సహాయం లేకుండానే రోగి తన రోగ లక్షణాలను ఒక గణక యంత్రంలోకి పంపి, కొన్ని క్షణాలలో వైద్య సలహానుపొందే రోజులు రావచ్చునా? ఇదిపూర్తిగా తమాషాకు చెప్పుకునే మాటకాదు.

సైబర్నెటిక్స్‌ను అంటే గణితము, తర్కము, కంప్యూటర్ టెక్నాలజీ-వైద్య శాస్త్రంలో ప్రపంచమంతటా ప్రయోగిస్తూనే వున్నారు. ముందు యిదిభాగా అభివృద్ధి కావలసిన విజ్ఞానశాఖ. ఈవిషయమై మూడేళ్ళ క్రితం మొట్టమొదటి అంతర్జాతీయ మహాసభ నేపుల్స్‌లో జరిగింది. రెండవ మహాసభ గతపడాది ఆమ్‌స్టర్డ్‌మ్‌లో జరిగింది.

అమెరికాలోనూ, సోవియట్ దేశంలోనూ యీ విజ్ఞాన కృషి బాగా అభివృద్ధి అయింది, చెకోస్లావాకియాలో యీశాఖలో ప్రప్రథమంగా కృషి చేసినవారు డాక్టర్ కారెల్ సిలింక్. ఆయన గతపదేళ్ళ నుండి సైబర్నెటిక్ వైద్య విజ్ఞానంలో ప్రయోగాలు చేస్తున్నారు. థైరాయిడ్ గ్రంథిలో వచ్చే చెడు మార్పులను, బహుళ సంఖ్యాక స్థాయిలో సర్వే చేయడానికి ఆయన ఒకకొత్త పద్ధతిని కనుగొన్నారు. ఈక్రోడీకరణ, వర్గీకరణ పద్ధతి, రోగనిదాన యంత్రాలను డిజైన్ చేయడానికి మంచి ప్రాతిపదిక అయింది.

ఇతర వ్యాధులవలెనే గ్రంధులలో చెడుమార్పులు కూడా పరస్పర సంబంధంగల అనేక రోగ లక్షణాలకు కారణమవుతాయి. ఈరోగ లక్షణాలు వివిధ స్థాయిలలో, అనేక కలయికలతో కనిపిస్తాయి, అవి రోజురోజూ మారుతూ వుంటాయి, థైరాయిడ్ వ్యాధి మూలముగా కనబడే రోగ లక్షణాలను డాక్టర్ సిలింక్ ముఖ్యమైన పదకొండు గ్రూపులుగా అంటే చర్మం, కండరాలు,నరాలు గుండె, కళ్ళు మొదలైనవాటి పరిస్థితిని-విభజించారు, వీటికి 0నుండి 9వరకూ అంకెలను కేటాయించారు. "0"ను నార్మల్‌గానూ, జేసిసంఖ్యలను నార్మల్‌కు ఎక్కువగానూ, సమసంఖ్యలను నార్మల్‌కు తక్కువగానూ, 6కు మించిన అంకెలను విషమ పరిస్థితిగానూ పరిగణించారు.

ఆవిధంగా పదకొండు అంకెలు రోగి పరిస్థితిని పూర్తిగా తెలియజేస్తాయి. దీనివల్ల వ్యాధి చరిత్రను వేరే వ్రాసుకోనవసరముండదు.

డాక్టర్ సిలింక్ పద్ధతి ప్రకారం యంత్రంలోంచిపదకొండుసున్నాలు (0) వచ్చినట్లయితే గ్రంథిలో ఏలాంటి చెడు లక్షణాలు లేవన్న మాట, తొమ్మిదవ అంకెగాని 7 అయితే, పిట్యూటరీ గ్రంథి వ్యాధిగ్రస్తమైనందు వల్ల కంటి గ్రుడ్డు మీద ఒత్తిడి ఏర్పడి రోగికి దృష్టి పోయే ప్రమాదముందన్న మాట, కొన్ని వ్యాధి లక్షణాల పరస్పర సంబంధాల మూలముగా రాగల ప్రమాదం సూచించబడుతుంది,

ఈ గణాంక విజ్ఞాన పద్ధతిలో పరిశోధనలు జరిగినప్పుడు డాక్టర్ సిలింక్ లేబొరెటరీకి దేశంలోని 48 వైద్య కేంద్రాల నుండి వారానికి పదివేల మంది రోగుల గురించి సమాచారం వస్తూవుండేది. ఆయన ఈసమాచారాన్ని గణాంక యంత్ర సహాయంతో విశ్లేషించి, వివిధ రోగుల విషయమై వైద్య సలహాలు పంపించేవారు.

అయితే యీవ్యాసం ప్రారంభంలో వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ డాక్టర్ సిలింక్ యిలా అన్నారు "అయితే గణాంక యంత్రాల వల్ల డాక్టర్ల అవసరం లేకుండా పోతుందని నేననడంలేదు. కాని యీగణిత విజ్ఞాన పద్ధతిలో రోగ నిదానం సాగించినట్లయితే తక్కువమంది వైద్యులు ఎక్కువమంది రోగులకు సహాయ పడగలరు."

గణాంక యంత్రాలు, పాఠ్య గ్రంథాలు వ్రాయడానికి కూడా తోడ్పడతాయి. ఒక నిర్ణీత కాలములో అత్యధిక సంఖ్యలో రోగుల వైద్య వివరాలను విశ్లేషించడం ద్వారా కంప్యూటర్ యంత్రం రోగ లక్షణాల కొత్త కలయికలను కనిపెట్టగలదు. వ్యాధిలో జరిగే కొత్త పోకడలను తెలియజేయగలదు. కాబట్టి అది వైద్య విజ్ఞాన ప్రగతికి ఎంతో దోహదం చేస్తుంది.

గ్రామ,నగర ప్రాంతాల్లో గోదాములు

సహకారాభివృద్ధి సంస్థ సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, సెప్టెం 19

ద్వితీయ, తృతీయ ప్రణాళికాకాలాలలో దేశంలో గ్రామ ప్రాంతాలలోనూ నగరప్రాంతాలలోనూ గోదాముల నిర్మాణంలో సాధించిన ప్రగతిని జాతీయ సహకారోద్యమాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక వర్గం యీనెల 18 వ తేదీన న్యూఢిల్లీలో సమావేశమై సమీక్షించింది. గోదాములను త్వరితగతిని నిర్మించవలసివుందని యీ సంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

గ్రామ ప్రాంతాలలో 10 వేల గోదాములనూ, ప్రాథమిక మార్కెటింగు సంఘాలకు 662 గోదాములనూ, కేంద్ర మార్కెటింగు సంఘాలకు 61పెద్ద గోదాములనూ, జిల్లా మార్కెటింగు సంఘాలకు 50 గోదాములనూ నిర్మించాలని తృతీయ ప్రణాళిక నిర్దేశిస్తోంది. అంటే, తృతీయ ప్రణాళిక ఆఖరునాటికి మొత్తం దాదాపు 23 లక్షల టన్నుల సరుకును నిలవ చేయగల గోదాములు నిర్మించబడతాయన్న మాట.

గత సెప్టెంబరు నెలాఖరుకు, దాదాపు 8600 గ్రామీణ గోదాములూ, మార్కెటింగు సంఘాల 1059 గోదాముల నిర్మాణం పూర్తయింది. 1852 గ్రామీణ గోదాములూ, మార్కెటింగు సంఘాల 477 గోదాములూ అప్పటికి నిర్మాణంలో వున్నాయి. గోదాముల నిర్మాణం, ముఖ్యంగా కొన్ని రాష్ట్రాలలో మందకొడిగా సాగడానికి కారణాలను యీసంస్థ పరిశీలించింది.

జాతీయ సహకారాభివృద్ధిసంస్థ గోదాముల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తోంది. జిల్లా మార్కెటింగు సంఘాలూ, కేంద్ర మార్కెటింగు సంఘాలూ యీ సహాయాన్ని వినియోగించుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా యీ సహకార సంఘాలకు అప్పుల రూపంలోనూ, సబ్సిడీ రూపంలో ధన సహాయం చేస్తున్నాయి.

శీతల నిలవ కేంద్రాల ఏర్పాటుకుకూడా యీ సంస్థ సహకార సంఘాలకు సహాయం చేస్తోంది. అట్టి ఆరు శీతల నిలవ కేంద్రాల ఏర్పాటుకు యీసంస్థ 1962-63లో రూ, 13 1/2 లక్షలు యిచ్చింది.

చేనేత నిధులు సద్వినియోగం కావాలి

భారత దేశంలో వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ ప్రధానమైన కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతూ వుంది. దేశం మొత్తంమీద యీ పరిశ్రమపై సుమారు 2 కోట్ల మంది ప్రజలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఆధారపడివున్నారని పెద్దలు చెప్పుచున్నారు.

మహాత్మా గాంధీ గారు ప్రారంభించిన ఖాదీవుద్యమం యీ చేనేత పరిశ్రమకు నవజీవం పోసింది. చేతితో వడికి, చేతితో నేసిన బట్టనే ధరించవలెననే ప్రచారం దేశవ్యాపితంగా జరిగినది. క్రమేణా మన దేశం స్వాతంత్ర్యాన్ని పొంది.ది. స్వాతంత్ర్యం పొందినప్పటి నుండీ పూజ్య బాపూజీ చెప్పినట్లుగా కుటీర పరిశ్రమల రక్షణకై మన కాంగ్రెస్ ప్రభుత్వం శక్తికొలది ప్రయత్నిస్తూంది.

భారతదేశంలో వున్న 44 కోట్ల జనాభాలో చేనేత పరిశ్రమపై జీవించే 2కోట్ల ప్రజలయొక్క క్షేమాన్నికోరి మిగిలిన 42కోట్ల ప్రజలు ధరించేమిల్లు గుడ్డమీద గజం1కి 12 నయాపైసలు మొదలు 150నయాపైసలు పైవరకు పన్ను విధించి దాని ద్వారా వచ్చే డబ్బును దేశంలోని 2 కోట్ల చేనేత ప్రజల క్షేమంకొరకు ప్రతి పంచవర్ష ప్రణాళికలోను కోట్లకొలది రూపాయలు కేటాయిస్తూవుంది. ఈ విధంగా యిచ్చే కోట్లకొలది రూపాయల్లో 1/3 వంతు ఋణంగాను, 2/3 వంతు గ్రాంటుగాను యిస్తూవుంది. దీనినిబట్టి చేనేత పరిశ్రమ యెడల కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ఉదార స్వభావమును కలిగివున్నదో మనం గమనించాలి.

రెండవ విషయమేమనగా 44కోట్ల జనాభాలో 2 కోట్ల చేనేత ప్రజలు గాక మిగిలిన 42 కోట్ల ప్రజలు తమ తమ అవసరాలకై ఉపయోగించుకొనే ప్రతి గజం బట్టకు ఎక్సైజు సుంకం రూపంగా చేనేత పరిశ్రమకు కొంత డబ్బు చెల్లిస్తూవున్నారు. ఈ తిగారీ గనుల్లో, కార్మాగారాల్లో, వ్యవసాయంలో, రోడ్ల నిర్మాణంలో ఉదయం మొదలు సాయంకాలంవరకు చెమటలోడ్చి కష్టపడే ప్రతి కూలీ, ఆఫీసుల్లో పనిచేసే ప్రతి గుమస్తా, ప్రతి ఆఫీసరు ప్రతిశాఖ ఆఫీసులలో పనిచేసే ప్రైడిల్‌మన్, ప్రూఫ్ రీడరు, కంపోజిటరు, సబ్ ఎడిటరు, ఎడిటరు, పేపర్లు అమ్మే కుర్రవాడు, వారూ వీరూ అను విచక్షణ లేకుండా ప్రతి ఒక్కరూ వారి వారి వుపయోగం నిమిత్తం కొనే ప్రతి గజం బట్టకు ఎక్సైజు సుంకాన్ని చెల్లిస్తూవున్నారు. అనగా సుంకాన్ని చెల్లించి తద్వారా దేశంలోనున్న చేనేత పరిశ్రమాభివృద్ధికై సహాయపడుతూ ఉన్నారన్నమాట. ఈరీతిగా సేకరించిన డబ్బునుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతి పంచవర్ష ప్రణాళికా రచనాకాలంలో వివిధ రాష్ట్రాలలోని చేనేత పరిశ్రమాభివృద్ధికి కోట్లకొలది రూపాయలు కేటాయిస్తూవుంది.

దేశ వ్యాప్తముగావున్న కార్మిక, కర్షక తదితర శ్రమ జీవులయొక్క బుద్ధిజీవుల యొక్క కష్టార్జితంలో కొంత భాగం యీ నిధుల రూపంలో చేనేత పరిశ్రమాభివృద్ధికై వస్తూంది. ఈ డబ్బు ఎంత విలువైనదో, ఎంత పవిత్రమైనదో చేనేత సహకారోద్యమంలో అధికార పదవుల్లో వున్న ప్రతి వ్యక్తి తప్పక తెలుసుకోవాలి. ప్రభుత్వం యీ విధంగా మనకు యిచ్చిన ధనాన్ని ఎంత జాగ్రత్తగా ఉపయోగించాలో గమనించాలి. ప్రభుత్వం మన రాష్ట్రంలోని సహకారసంఘాలకు యిచ్చిన డబ్బు, కలుగజేసిన తదితర సౌకర్యాలను ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో షుమారు 2 సంవత్సరముల క్రితం ఆంధ్రశాసనసభా భవనములో లభ్యపరిశ్రమల శాఖామంత్రిగారికి ఒక చేనేత శాసనసభా సభ్యునకు జరిగిన వాదోపవాదాలవల్ల ప్రజలందరికీ తెలిసింది. ఇదీ యీ నాడు మన రాష్ట్రంలోని చేనేత సహకార రంగం యొక్క నిజస్వరూపం.

ప్రతి రోజూ ఏ పత్రిక జూచినా సహకారోద్యమాన్ని ప్రోత్సహించాలని, అన్ని రంగాల్లో సహకార సంఘాలు స్థాపించాలని ఢిల్లీ నుండి రాష్ట్రం వరకు మంత్రుల ఉపన్యాసాలు, కేటాయించినడబ్బు చాలడం లేదు. ఇంకా కొన్ని కోట్లరూపాయలు మాకు ఇవ్వండి అని సహకారోద్యమ నాయకుల గంభీరోపన్యాసాలు ప్రకటింపబడుతూవుంటాయి. వీరి ఉపన్యాసాలు చదువుతూఉంటే సహకారోద్యమంలో వున్న మంచి చెడ్డల రెంటిని పరిశీలించి యీ గంభీరోపన్యాసాలు చేస్తున్నారా లేక సహకారోద్యమం వృద్ధిచెందినా దిగజారినా మాకేమి సంబంధలేదు, ప్రభుత్వ ధనాగారాల్లోనుండి డబ్బు తీసుకొని ఖర్చు చేయడమే మా వుద్దేశమని మాట్లాడుచున్నారో తెలియడంలేదు.

శ్రీ జి. కోటయ్య

సహకార వ్యవసాయ రంగం, సహకార చేనేతరంగం వగైరా వగైరా సహకార సంస్థల చరిత్రలు పరిశీలించి సహకార సంస్థల రిజిష్ట్రార్లు యిచ్చిన రిపోర్టులున్నవి. వాటిని ఒకసారి పరిశీలిస్తే యీ సహకారోద్యమంలో నూటికి ఎన్ని సంస్థలు నష్టపోకుండా నడుస్తున్నవో మనకు విశదం కాగలదు. అసలు యీ లోపం ఎక్కడున్నది? కొంతమంది సహకారోద్యమాన్ని గురించి గంభీరోపన్యాసాలు చేయడం అందులో అధికారంవచ్చి, కళ్ళఎదుట ధనరాసులు, మోటారుకార్లు, అడుగులకు మడుగులొత్తే నౌకర్లు, తనచుట్టూ తిరిగే గుమస్తాలు వీళ్ళను చూడగానే ఉపన్యాసంలో చెప్పిన మాటలను పూర్తిగా మర్చిపోయి సహకార ధనాగారానికి సన్నగా ఒక ప్రక్కనుండి చిన్న ధారనుపెట్టి దానిని తమ జేబుల్లోకి మళ్ళించడం జరుగుతూవుంది. క్షమించాలి, బుద్ధిమంతులైన వారికి యీ మాటలు వర్తించవు). అందువల్ల కొన్ని కొన్ని సహకార సంస్థల్లో ఎంత వ్యాపారం జరిగినా లాభాలు రావు. కొన్ని సంస్థలు అసలు మూతపడిపోవుచున్నవి.

మన ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘం సంగతి కొంచెం విచారిద్దాము. దీనికి కోట్లకొలది రూపాయలు నిధులున్నవి. ప్రతి పంచవర్షప్రణాళికలోను కోట్లకొలది రూపాయలు పొందుతూ వుంది. ప్రచారమునకు కావలసిన సదుపాయములున్నవి. గవర్నమెంటులో అన్ని విభాగాల పలుకుబడివున్నది. సహకారమే ప్రధానోద్దేశముగా యీ సంఘం నిష్కల్మషంగా పనిచేస్తూఉంది. కాని దీనిలో లాభాలుచూస్తే చాలా విచిత్రంగా వుంటుంది.

ఈ సంఘం తనయొక్క అధీనఅమ్మకపు డిపోలద్వారా 1953 సం॥మొదలు 1959 సం॥వరకు 8 కోట్ల 89 లక్షల 49 వేల రూపాయల విలువగల సరుకులు అమ్మినా 1959 వరకు సదరు సహకార సంఘానికి వచ్చిన లాభం 16 వేల (పదహారు వేల) రూపాయలు మాత్రమే. ఆరు సంవత్సరాల్లో షుమారు నాలుగు కోట్ల రూపాయల అమ్మకం మీద పదహారువేల రూపాయలు లాభంవచ్చిందంటే సహకారోద్యమంలో వున్నది. "సహకారమా" లేక "కారమా" ప్రజలే ఊహించుకోవాలి.

షుమారు 25 వేల రూపాయలు పెట్టుబడితో చేనేత వస్త్ర వ్యాపారం చేస్తూవున్న వ్యక్తులు ప్రతి సంవత్సరం షుమారు 3 వేలు మొదలు 4, వేల రూపాయల వరకు లాభం గడిస్తూ వున్నారు అనగా 6 సంవత్సరాల కాలంలో 18 వేలు మొదలు 24 వేల రూపాయల వరకు లాభంపొందుతూ వున్నారు. ప్రభుత్వ సహాయం ఏ విధంగానూ లేని ఒక్క వ్యక్తి ఒక మహా సంస్థ ఎంత లాభం తీస్తున్నదో అంత లాభాన్ని గడిస్తూవున్నాడు. దీనినిబట్టి సహకార సంస్థల రహస్యం మనకు అర్థమవుతూవుంది.

చేనేత పరిశ్రమ అభివృద్ధికై ప్రభుత్వం యిచ్చే డబ్బు చాలడంలేదని మన ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడగవచ్చు తప్పులేదు. కాని ప్రభుత్వం యిచ్చే డబ్బును, కలుగజేసే సౌకర్యాలను మనం సద్వినియోగం చేస్తున్నామో లేదో ఆంధ్ర శాసన సభా భవనంలో షుమారు 2 సంవత్సరముల క్రితం చేనేత సమస్యలపై ఒక మంత్రిగారికి ఒక చేనేత శాసనసభా స

సినీ-జగత్తు

(మా సినిమా ప్రతినిధి)

రికార్డు స్థాపించిన లవకుశ

నిర్మాతకు ధైర్యోత్సాహాలూ, డిస్ట్రిబ్యూటర్లకు వ్యాపారమూ, ఎగ్జిబిటర్లకు ప్రతిష్ఠ ప్రేక్షకులకు వినోదానందాలూ కలుగచేసి రికార్డు స్థాపించిన తెలుగు చిత్రం "లవకుశ."

తెలుగు చలనచిత్రరంగంలో తొలి రంగులచిత్రంగా అదితయారుకావడమే కాక ఇంతవరకూ ఏతెలుగు చిత్రమూ సాధించుకోజాలనంత విజయాన్ని సాధించింది; రజతోత్సవ స్థాయికి వచ్చింది.

చిత్రం బాక్సాఫీసు హిట్ కావడంలోని కిటుకులు లవకుశనిర్మాణంలో ఏమైనా కనిపిస్తాయేమోపరిశీలించాలి. హిందీ చిత్రరంగంలో ఈమధ్య "తెలుపు నలుపు" చిత్రాలు, తక్కువై రంగుల చిత్రాలుఎక్కువవుతున్నాయి. బ్రహ్మాండమైన సెట్టింగ్స్, నయనమనోహరమైన టాడ్ డోర్ దృశ్యాలూ, ట్రిక్ దృశ్యాలూ ఉండేచిత్రాలు రంగులకు బాగా నప్పుతాయి. హాలీవుడ్ నిర్మాతలు కూడా ముందు బిల్లికల్ కథలకే రంగులు జోడించారు; తర్వాత టూరిజం ప్రాధాన్యం న్న చిత్రాలనుకూడా రంగుల్లో తీశారు. పిమ్మట క్రమంగా ప్రజల్ని రంగులకు అలవాటుపరిచి చక్కని సాంకేతిక నైపుణ్యాన్ని సూచిస్తూ సాంఘికాలను కూడా రంగుల్లో తీయడం అధికంచేశారు. మన హిందీ రంగంవారుకూడా తొలిప్రయత్నాలు (రంగుల చిత్రాల రంగు) సెట్టింగులు, యుద్ధాలూగల చారిత్రక కథలకే ప్రయోగించిచూశారు. ప్రజల్ని రంగులకు అలవాటుచేసి యిప్పుడు టాడ్ డోర్ దృశ్య ప్రాధాన్యము, ప్రేమ పయ్యాటలూఉన్న ప్రతి చిత్రమూ రంగుల్లోనే తీస్తున్నారు.

తెలుగులో రంగులచిత్రం రావడం ఇదే ప్రథమం. రంగులకు అనువైన కథనే ఎన్నుకోడంలోనే చిత్రవిజయం ఆధారపడింది. కథలోఉన్న శాశ్వత విలువలు కూడా చిత్రవిజయానికి కారణభూతమైంది. సదాశివబ్రహ్మం రచన కూడా చిత్రాన్ని ఆకర్షకం చేసింది. సంగీతం, ముఖ్యంగా లవకుశ పాత్రధారులైన చిరంజీవులు ప్రేక్షకుల్నిపదేపదే ఆకర్షించుకుంటున్నారు.

ఇంతకూ లలితాశివజ్యోతివారు దూరదృష్టిగలవారు. "రహస్యం" అనే మరో రంగులచిత్రాన్ని కూడా "లవకుశ" స్థాయిలోనే నిర్మించాలని తలపెడుతున్నారు.

"లవకుశ" ఎన్నిచోట్లనో రజతోత్సవాలు జరుపుకొని ఇంకా ప్రజల్ని ఆకర్షిస్తూనేఉంది. చుట్టుపట్ల గ్రామాలనుండి కూడా బండ్లుకట్టుకొని అన్నం మూటలు తెచ్చుకొనివచ్చిలవకుశచూసి వెళ్తున్నారని వింటున్నాం. అసలు చలనచిత్రాలంటూ రావడం ప్రారంభమైన తొలిదినాల్లో కూడా ఇలాగే ప్రజలు తండోపతండాలుగా వచ్చి చూశారు. అన్నికథలూఒకేరీతిగా ఉన్నా ప్రతిచిత్రంలోనూ ఒకేసెట్టు తారాగణం కనిపిస్తూ వారి నటనకూడాఅన్ని చిత్రాల్లో ఒకటిగానే ఉంటున్న ధోరణిలోనూ మనచిత్రాలు తయారవడం ప్రారంభమయ్యాయి. చిత్రానికొక విశిష్టత అంటూ ఏమీలేదు. ఇదిహాస్య చిత్రం. ఇది చారిత్రక చిత్రం, ఇది సాంఘిక వాతావరణంలోని ఫలానా సమస్యను రూపించినచిత్రం, ఇది టూరిస్టు విలువలు ఉన్నచిత్రం, ఇది ప్రేమచిత్రం ఇది సాహసచిత్రం-ఇలా మన చిత్రాల్ని అసలువిడదీసుకోని విలువలు కట్టుకొనే వీలుఉండడమేలేదు. అన్నీ నవరసభరిత చిత్రాలే, తీరా ఏ చిత్రమూ ఏరసంవారికీ పూర్తిసంతోషాన్ని కలిగించలేదు.

ఈచిత్రవాతావరణంలో "లవకుశ" ఒక పెద్ద "రిలీఫ్" లాగా వచ్చింది. ప్రజలు విరగబడుతున్నారు. లవకుశ విజయవంత మైందిగదా అని మళ్ళీ అలాంటి చిత్రమే మరొకరు తయారుచేస్తే విజయంపొందుతుందో లేదో చెప్పడం కష్టం. చిత్రరంగంలోనైనా మరే రంగంలోనైనా అనుకరణ పనికిరాదు. ఒకొక్కచిత్రంలో ఒక్కొక్క కొత్త విలువను ప్రజలకు అందించేట్లుసాహసించాలి.

లవకుశచిత్రం హైద్రాబాద్-బసంత్ లోను వరంగల్-రాజరాజేశ్వరిలోనూ సిల్వర్ జూబిలీజరుపుకొని ఇంకా సాగుతున్నది. ఈమధ్య-ప్రచారంకోసమే కావచ్చు--అర్థశతదినోత్సవాలు, శతదినోత్సవాలూ, సంయుక్త శతదినోత్సవాలకు అలవాటుపడిన ప్రేక్షకులు లవకుశ సిల్వర్ జూబిలీ ఉత్సవాలు భారీయెత్తున నిర్మాతలు ఎందుకుతల పెట్టలేదంని అనుకుంటూనేఉన్నారు. తారలూ, సాంకేతిక నిపుణులూఇదుగో ఈవారంలో వస్తారట, అదుగో ఆవారములో వస్తారటలని వదంతులు లేపుకొని ఊరుకుంటున్నారు. కాని ఉత్సవాలద్వారా మాత్రమే జ్ఞాపకం ఉంచుకోవలసిన చిత్రంగా ఉండేస్థాయిలోకి వెళ్ళిపోవడము కూడా ఒకరకంగా మంచిదే.

లవకుశ చిత్రాన్ని ఇప్పటికి2న్నర లక్షలమంది చూశారు హైదరాబాద్ నగరంలో; ఇక వరంగల్లులో పైతే చుట్టుపట్ల గ్రామాలనుండి కుటుంబాలకు కుటుంబాలే వచ్చి వరంగల్లులోని చుట్టాలు స్నేహితుల ఇళ్లల్లో విడిదిచేసి చిత్రంతూని వెళ్తున్నాయి-కాగావరంగల్లులో ప్రేక్షకులసంఖ్య మూడు లక్షల 50 వేల వరకూచేరింది. దీన్నిబట్టి రాబడి కూడా తెలుగుచిత్రరంగంలో ఒక రికార్డునే స్థాపించి ఉంటుందనడం అసత్యంకాదు.

రహస్యం

గేవాకలర్ లవకుశ ద్వారా విజయం పొందిన లలితాశివజ్యోతివారు మరో రంగుల చిత్రం "రహస్యం" తీయబోతున్నారు. ఇదికూడా భారీయెత్తున నిర్మాణపు విలువలు, నటన విలువలు కలిగేఉంటుందట. శ్రీమల్లాది రామకృష్ణశాస్త్రి పాటలు వ్రాస్తున్నారు. ఇంకా తారాగణం స్థిరపడలేదు కాని ఇద్దరు ప్రధాన పురుష తారలూ, మరిద్దరు ప్రముఖ స్త్రీ తారలూ ఉంటారట. మల్లాది వ్రాసిన ఒక భక్తి గీతం ఘంటసాల పాడగా రికార్డుచేశారు; సంగీత దర్శకత్వము కూడా ఘంటసాలదే.

ఆగస్టు ఆఖరున ఈ నూతన ఈస్టుమన్‌కలర్ చిత్రనిర్మాణానికి వాహినీ స్టుడియోస్‌లో లలితాపూజతో ప్రారంభోత్సవాన్ని నిర్మాత శ్రీ శంకరరెడ్డి నిర్వహించారు. ఈ "రహస్యం" చిత్రం జానపద చిత్రమని తెలుస్తున్నది.



లవకుశ చిత్రంలో శ్రీరాముడు ఎన్. టి. రామారావు

110 చిత్రాలు: అంజలి

అంజలీదేవి 16 సంవత్సరాల క్రితం "గొల్లభామ" చిత్రంతో ప్రారంభించి ఇప్పటికి 110 చిత్రాలు పూర్తిచేసింది. 1962 నుండి మాత్రం ఇతరులు తయారుచేసే చిత్రాల్లో నటించరాదని నిర్ణయించుకొని అంజలీ పిక్చర్స్‌సంస్థను స్థాపించి సొంతంగా నిర్మాతగా మారింది. ఇప్పుడు అంజలీపిక్చర్స్ నిర్మిస్తున్న హిందీ చిత్రం "ఫూలోంకా సేజ్" లో ఆమె నటించడంలేదు; దాన్ని తెలుగులో కూడా తీయదలిచారు కాబట్టి ఆ తెలుగు చిత్రంలో నటించవచ్చు. ఇప్పటికి అంజలీదేవి 8 హిందీ చిత్రాల్లో కూడా నటించింది. ఆమె నటించిన నాగదేవత (తెలుగు చిత్రం) నేడే జంటనగరాల్లోనూ విడుదలవుతున్నది. అంజలీదేవి భర్త అది నారాయణరావు తొలిసారిగా స్నేహితుడు క్లాస్‌మేటు అయిన బి. ఏ. సుబ్బారావు తీసిన "పల్లెటూరి పిల్ల" ద్వారా సంగీత దర్శకుడుగా చిత్ర రంగానికి పరిచయమయ్యారు. వీరికి యిద్దరు కుమారులున్నారు, ఒకరు ఇంజనీరింగ్ చదువుతున్నాడుకూడా. అయినా విశ్రాంతికి సినిమా పరిశ్రమపట్ల శ్రద్ధగాని అందులో పరిశ్రమించాలన్న ఆసక్తిగానీలేదు, వాళ్ళెప్పుడూ అసలు స్టుడియోల చాయలకే రారట.

పద్మినీ ప్రియదర్శిని వివాహం

ఇటీవలగా దక్షిణాది చిత్రాల్లో నాట్యతారగా పైకివచ్చిన పద్మినీ ప్రియదర్శిని వివాహం సెప్టెంబరు 5న మద్రాసులో జరిగింది. భరతనాట్యములో సముచిత శిక్షణ పొందిన పద్మినీ ప్రియదర్శిని అనేక నృత్యప్రదర్శనల్ని కూడా ఇచ్చింది. ఈమె హిందీ చిత్రరంగానికి కూడా అచిరకాలంలోనే పరిచయమైంది. పద్మినీ ప్రియదర్శిని నటించిన హిందీచిత్రం"దిల్ హీతో హై" నేడే జంటనగరాల్లో విడుదలవుతున్నది. ఈమె టి. కె. రామచంద్రన్‌ను వివాహ మాడింది. వివాహోత్సవానికి పద్మిని, అంబిక, దర్శక నిర్మాత శ్రీధర్ మున్నగువారు హాజరైనారు. ఆ సాయంత్రం సిర్కాజి, ఎస్. గోవిందరాజన్ బృందం పాటకచేరీ జరిగింది.

అంబలీ పిక్చర్స్ వారి "ఫూలోంకా సేజ్" చిత్రంలో మనోజ్‌కుమార్.

గుడి గంటలు

జనవరిలోనే విడుదలకు ఉద్దేశించబడి తయారవుతున్న మరో చిత్రం బారిపోటు నిర్మాతలు రాజలక్ష్మీ ప్రొడక్షన్స్‌వారి "గుడిగంటలు". ఆలయమణి అనే తమిళ చిత్రానికిది అనుసరణ. ఘంటసాల సంగీతం కూరుస్తున్నారు. ఇప్పటికి ఐదురీళ్ళు పూర్తయ్యాయట. వాసంతి, ఎన్. టి. రామారావులతో రెండు పాటలు చిత్రీకరించారు. ఈ నెలలోనే షూటింగ్ ప్రారంభించబడిన గుడిగంటలకు వి. మధుసూదనరావు దర్శకత్వం వహిస్తున్నారు. కృష్ణకుమారి, జగ్గయ్య రేలంగి, గిరిజ, రమణారెడ్డి, మిక్కిలినేని, శాంతకుమారి మున్నగువారు నటిస్తున్నారు.

తిరుపతిలో సినీఆర్టిస్టులు

తిరుపతిలోని ఆంధ్ర పశువైద్య కళాశాల హాస్టల్ లలితకళా సమితికి ఈ నెల మొదటి వారంలో సినిమా రంగంలో పాటల రచయితగా ఉండి అనేక మధురమైన పాటలు వ్రాసిన శ్రీ చెరువు ఆంజనేయశాస్త్రి ప్రారంభోత్సవం జరిపారు. సంగీత దర్శకుడు టి. వి. రాజు, సంగీత విమర్శకుడు ఎ. వి. కె. రంగారావు, నటుడు హరనాథ్ మున్నగువారు కూడా యీ ఉత్సవంలో పాల్గొన్నారు. శ్రీ ఆంజనేయశాస్త్రి "దేవుళ్ళే అల్లుళ్ళయితే" అను తన రేడియో నాటిక నుండి హాస్యఘట్టాలు వినిపించి నవ్వించారు

కన్నడంలో కూడా కొత్త తారలు

ఇటీవల మద్రాసులోని వీనస్ స్టుడియోస్‌లో ప్రారంభించబడిన "కళావతి" అనే నూతన కన్నడ చిత్రంలో ప్రధాన పాత్రలకు కొత్త తారల్ని ఎన్నుకున్నారు. నాటకరంగస్థలం మీద మహోన్నత ప్రయోగాలు చేసి బ్రహ్మాండమైన సెట్టింగులతో దాదాపు పాతికేళ్ళ క్రిందటనే నాటకాలకు సినిమా ఆకర్షణలు సమకూర్చి విజయవంతంగా ప్రదర్శనలు నిర్వహించిన గుబ్బివీరన్న కంపెనీ అధిపతి గుబ్బి వీరన్న కుమార్తె లత "కళావతి" లో చిత్రంలో నటించడానికి తన కుమార్తె రాజశ్రీని, నూతన నటి శోభనను, సురేంద్ర. సి. హెచ్. ఆత్మ, కేశవరావు దాచే మున్నగువారిని శాంతారాం నిర్ణయించారు. ఇందులోనాయక పాత్రకు ఒక సరికొత్త నటుని శాంతారాం పరిచయం చేయబోతున్నారని తెలుస్తున్నది. కె. నారాయణ కథ ఆధారంగా తయారయ్యే ఈ చిత్రానికి విశ్వామిత్ర అదిల్ సంభాషణలు వ్రాశారు.

షోరాబ్-రుస్తుం

ఫిరదౌసీ కవి షానామా గ్రంథద్వారా అమరమైనా షోరాబ్-రుస్తుం గాథ ఇప్పుడు రాంసే ప్రొడక్షన్స్ కొరకు విశ్రాంబేడేకర్ దర్శకత్వాన తయారై త్వరలో జంటనగరాల్లో విడుదల కాబోతున్నది. హిందీ చిత్ర రంగాన్ని కొన్నాళ్ళు ఉర్రూతలూగించిన సురయా ఇందులో తిరిగి నటించింది. యోధుడు రుస్తుం (పృథ్వీరాజ్)ను ప్రేమించి పెండ్లాడిన రాకుమారి తహమినియాగా ఆమె నటించింది. వీరికుమారికిజన్మించిన యోధుడు షాహరాజ్‌గా ప్రేమనాథ్ నటించాడు. ఆలనాటి పర్షియన్ సామ్రాజ్య వైభవాలు, సౌందర్యాలు, యోధానుయోధత్వం, చారిత్రక విశేషాలు అన్నింటితో ఎఫ్. యు. రాంసే ఈ చిత్రాన్ని ఆకర్షకంగా బ్రహ్మాండమైన సెట్టింగులతో నిర్మించారు, సజ్జాద్ హుస్సేన్ సంగీతం కూర్చిన ఈ చిత్రములో ముంతాజ్, సజ్జన్, అజాద్, మెరీవిన్, నిరితా, ఎన్. నాజిర్ మున్నగువారు కూడా పాల్గొన్నారు.

తబలా కచేరీ

ఏడి బరో ఉత్సవాలలో భారతీయ కళాకారుల తబలాకచేరీని సెప్టెంబరు 5 వ బ్రిటిష్ పత్రికలు ప్రశంసించినవి.

దిగార్డియన్ పత్రిక ఇట్లావ్రాసినది; "పాలఘాట్ రఘు తన రెండు చేతులతో లయను సాక్షాత్కరింపజేసినారు. రఘూ, దిలీప్‌అక్బర్ ఖాన్‌ల జోడా చాల అద్భుతంగా ఉన్నది."

టైమ్స్ పత్రిక సంగీత శాస్త్ర వ్యాఖ్యాత ఇట్లా వ్రాసినారు: "దక్షిణ భారత సంగీతమునకూ ఉత్తర భారత సంగీతానికీ గల వైవిధ్యమును ఈ యేటి భారతీయ పాటకచేరీలు విశదం చేసినవి. రాగాలాపన మాధుర్యమును చవిచూపినవి."

లఢక్ పై వర్ణచిత్రం

రేడియో, సమాచారమంత్రిత్వశాఖ తాలూకు ఫిల్మ్స్ విభాగంవారు "లఢఖ్" గురించి తాము తయారు చేసిన డాక్యుమెంటరీ వర్ణచిత్రం, టోకియో నగరంలో ఈయేడు అక్టోబరు 1 నుంచి 6 వ తేదీవరకు జరిగే అంతర్జాతీయ సాంస్కృతిక చలనచిత్ర ప్రదర్శనోత్సవానికి పంపించారు.

ఫిల్మ్స్ విభాగంవారి ఈ డాక్యుమెంటరీలో లఢఖ్‌లో ప్రకృతిశోభ, కన్నుల విందుగా రంగురంగుల దుస్తులు ధరించే ప్రజల ఆచార వ్యవహారాలూ, మొదలైనవి చిత్రీకరించారు. వ్యవసాయదారులూ, దేశదిమ్మరులైన ఛంపాలూ, లామాలూ వున్నారు. బౌద్ధ మఠాల కాలవాలమై ఉండే మతజీవితం ఈచిత్రంలో అతిరమ్యంగావివరించారు. లఢఖ్‌లో బౌద్ధమత స్థాపనకు కారకుడైన బౌద్ధసన్యాసి, "పద్మసంభవ" గౌరవార్థం హెమిస్‌వద్ద యేర్పాటై ఉన్న మఠంలో ఏటా జరిగే నృత్యోత్సవాలు, ఈచిత్రంలో ఒకప్రధానఘట్టం. లఢఖ్ వివాహం, సాంప్రదాయ సిద్ధమైన లామా నృత్యంకూడా ఈ చిత్రములో చూడవచ్చు ఫిల్మ్స్ డివిజన్ వారు నిరుడు "నలంద" అన్నచిత్రాన్ని ఈఉత్సవానికి పంపారు ఈచిత్రాన్ని టోకియోలోను, జపాన్‌లోని ముఖ్య పట్టణాలలోను చాలాసార్లు ప్రదర్శించటం జరిగింది.

ఒకేమాట

అనౌచిత్యాలు లేకుండా, కళావిలువలతో తీర్చిదిద్దిన చిత్రంగా "పునర్జన్మ" ప్రేక్షకులకు ఒక కొత్తతరహా తెలుగు చిత్రాన్ని అవగాహనకు తెస్తున్నది.

'గోల్కొండ పత్రిక'

చిత్రంలోఅడుగడుగునా దర్శకుడు ప్రత్యగాత్మ ప్రతిభ ద్యోతకమవుతున్నది. అఖిల భారత స్థాయిలోను అంతర్జాతీయ స్థాయిలోనూ కూడా తెలుగు చిత్రాలకు పరిగణన అనతి కాలంలోనే లభించగలదనే ఆశాభావానికి ప్రత్యగాత్మ ఆస్కారం కల్పిస్తున్నారు. 'ఆంధ్రభూమి' కొత్త పోకడలతో సాగిన చిత్రం "పునర్జన్మ" 'ఆంధ్రజనపథి' ఉదాత్తమైన కథ, భావగర్భితమైన నటనా నైపుణ్యంతో కూడిన దర్శకత్వం, మధుర సంగీతం, అసమాన ఛాయాగ్రహణంతో మిళితమైన "పునర్జన్మ" చిత్రం అరుదుగా వచ్చే చిత్రాలలో ఒకటి.

'దక్కన్ క్రానికల్'

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్....

పునర్జన్మ

నిర్మాత: ఎ.వి. సుబ్బారావు * స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ * నవయుగ

3 వ ప్రణాళికాంతానికి

(3 వ పేజీ తరువాయి)

స్తోంది, చాలా రాష్ట్రాలలో సేద్యం నిమిత్తం సరఫరా చేసే విద్యుత్తు రేటు యింతకంటే తక్కువ లేదా కొంచెం యించుమించు 9 న.పై. లుంది. అస్సాం, బీహారు, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాలు, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలలో యీ రేట్లు రైతు చెల్లించగల గరిష్ఠ రేటుకంటే హెచ్చుగా వున్నాయి. విద్యుదుత్పాదన, పంపిణీల ఖర్చులనుబట్టి విద్యుత్సరఫరా రేట్లు నిర్ణయించ బడుతున్నాయని రాష్ట్ర విద్యుత్సరఫరా మండలులూ, విద్యుత్సరఫరా సంస్థలూ కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశాయని డాక్టర్ రావు వివరించినట్లు తెలుస్తోంది. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కూడా లోగడ యీ విషయాన్ని చర్చించడం జరిగింది. ఈ రేట్లు సమంజసంగానే వున్నాయనీ, వాటిని రద్దుచేయ నవసరం లేదనీ వారి ఉద్దేశం.

నగరానికి కేంద్రమంత్రి డా॥ కె.ఎల్. రావు రాక

హైద్రాబాద్ సెప్టెంబర్ 19

భారత ప్రభుత్వ సేద్యపు నీటి సౌకర్యాలు, విద్యుచ్ఛక్తి మంత్రి, డాక్టర్ కె. యల్. రావు యీ నెల 22 వ తేదీ ఆదివారం 9 గం, 25 ని. లకు హైదరాబాదు వస్తారు. నాగార్జునసాగర్ ఆనకట్టసందర్శించి వచ్చిన అనంతరం, యీ నెల 24 వ తేదీ మంగళవారం ఉదయం 10 గం. 5 ని. లకు హైదరాబాదు నుంచి మద్రాసు వెడతారు.

డాక్టర్ రావు యీ నెల 25 నుంచి 29 వరకూ నెల్లూరు, కృష్ణా జిల్లాలలో పర్యటిస్తారు. ఆయన పార్లమెంటరీ కార్యదర్శి, శ్రీ. ఎస్. ఎ మేహ్రీ కూడా యీ పర్యటనలో డాక్టర్ రావు వెంట వుంటారు.

ఆదిలాబాదు ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌ఛేంజి

5334 మందికి ఉపాధికల్పన

ఆదిలాబాద్, సెప్టెం 19

ఆదిలాబాదుజిల్లా ఉద్యోగ సాధక కార్యాలయం ద్వారా 18421 మంది ఉద్యోగాల కొరకు పేర్లు నమోదు చేసుకోగా 5334 మందికి ఉపాధి కల్పించ బడింది.

1958లో ఈ ఎంప్లాయి మెంటు ఎక్స్ఛేంజి పర్యాప్తై ప్రశంసనీయముగా నిర్వహింప బడుతున్నది.

గోకుల్ ప్రొడక్షన్స్ శ్రీతిరుపతమ్మ కథలో ఒక నృత్యదృశ్యం.

శరీరసామర్థ్యంపై డాక్యుమెంటరీ

"మీ శరీరదార్ఢ్యాన్ని పరీక్షించుకోండి" అన్న శీర్షికతో ఫిల్మ్స్ విభాగము తయారుచేసిన డాక్యుమెంటరీ చిత్రం సెప్టెంబరు 13 న దేశవ్యాప్తముగా విడుదలైంది.

శరీర సామర్థ్యంగురించి జాతీయ పరీక్షల కార్యక్రమం ఈచిత్రంలో వివరించారు. జూనియర్ వర్గం, సీనియర్ వర్గం అని రెండు వర్గాలకింద ఈ పరీక్షలు వర్గీకరించడం జరిగింది. వేగం, బలం, స్థైర్యత, చురుకుతనం, శరీరం నిలకడ మొదలైన ప్రాథమిక లక్షణాలను ఆధారం చేసుకొని ఈ వర్గీకరణ జరిగింది. నిర్ణీత పరీక్షలో కృతార్థులైన పురుషులకూ, స్త్రీలకూ మూడు నక్షత్రాలు, రెండు నక్షత్రాలు, ఒక నక్షత్రం వున్న పతకాలు, వారి వారి యోగ్యతల బట్టి బహూకరిస్తారు. శరీర దార్ఢ్యాన్నీ, సామర్థ్యాన్నీ పెంపొందించటానికి 1960 లో ప్రారంభించిన ఈపథకం వివిధరాష్ట్రాలలోనూ, యూనియన్ ప్రాంతాలలోనూ అమలులో వుంది.

శ్రీ తిరుపతమ్మ కథ

రాబోతున్న చిత్రాల్లో గోకుల్ ప్రొడక్షన్స్‌వారి శ్రీ తిరుపతమ్మకథ పండిత పామరజనరంజకంగా సిద్ధం చేయబడినట్లు రషెస్ చూసినవారు చెబుతున్నారు. చిత్రమంతా సిద్ధమైంది ఈ నెలలోనే సెన్సార్‌కు వెళ్తున్నది. పూర్ణాపిక్చర్స్‌వారు చిత్రాన్ని అక్టోబరు 4న జంటనగరాల్లో విడుదలచేయబోతున్నారు.

సాధారణంగా అపూర్వపతివ్రతాత్వ ధర్మాలను పాటించి అగ్ని పరీక్షలకు జంకకుండా నిలిచి లోక కల్యాణానికి అనువైన ఒకసత్యాన్ని తమ జీవితాల ద్వారా ప్రబోధించిన పలువురు సతీమణులు మనకు గ్రామదేవతలుగా ఉంటున్నారు. తాము కీర్తిమంతులై తమ కుటుంబాలకు తాము నివసించిన గ్రామానికి ప్రతిష్ఠను ప్రభావాన్నీ సాధించగలిగిన ఈ గ్రామదేవతల్లో తిరుపతమ్మ ఒకరు.

తిరుపతమ్మ మహాసాధ్వి, భర్త గోపి తిరుపతమ్మ విషయం పట్టించుకోకుండా అన్న మల్లన్న, వదిన, తల్లి పోషణలో అధీనపరిచి తన విలాస జీవితం తను గడుపుతుండేవాడు. తిరుపతమ్మను అత్త, తోడికోడలు కలిసి ఇన్నిన్ని అనరాని ఆరళ్లు పెట్టారు. అపప్రథలేపారు. గోపి వాటినివిని సహించలేక తిరుపతమ్మను హత్యచేస్తాడు. ఆమె శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తురాలు కావడంతో భగవంతుడు ప్రత్యక్షమై ఆమె సాధ్వీత్వాన్ని భర్తకు తెలియజేస్తాడు. దానితో గోపికూడా పశ్చాత్తాపపడి ఆత్మార్పణ కావిస్తాడు. దానితో తిరుపతమ్మ, గోపి అవూరి గ్రామ దేవతలుగా వెలుస్తారు.

ఈ కథను బి. యస్. నారాయణ దర్శకత్వంతో దోనేపూడి కృష్ణమూర్తి నిర్మించారు. పామర్తి కూర్చిన సంగీతం చిత్రానికి జీవనాడిగా ఉండంటున్నారు. తిరుపతమ్మగా కృష్ణకుమారి గోపిగా ఎన్. టి. రామారావు, మల్లన్నగా గుమ్మడి, అత్త తోడుకోడళ్లుగా సూర్యకాంతం, హేమలత, సానిగా రాజసులోచన నటించారు.

ప్రత్యేక తపాలాబిళ్ళ

కీ.శే. డాక్టర్ (శ్రీమతి) అనిబిసెంట్ గౌరవార్థం

న్యూఢిల్లీ, సెప్టెం 19

కీ॥శే॥ డా॥ (శ్రీమతి) అనిబిసెంట్ జన్మదినోత్సవ సందర్భంలో 1963 అక్టోబరు 1 న 15 న.పై. విలువచేసే ప్రత్యేక తపాలాబిళ్ళ ఒకటి విడుదల అవుతుంది.

ఈ తపాలాబిళ్ళ ఇండియా సెక్యూరిటీ ప్రెస్‌లో రూపొందించి అక్కడే ఫొటోగ్రేవర్ పద్ధతిలో ముద్రించారు. ఇది నీలి-ఆకుపచ్చ రంగులలో వుంటుంది. మొత్తం 25 లక్షల తపాలాబిళ్ళలు ముద్రించారు.

ఆదిలో ప్రత్యేక తపాలాబిళ్ళలు 88 ప్రదేశాలలో, తపాలాబిళ్ళల విక్రయ కేంద్రాలద్వారానూ పోస్టాఫీసుల ద్వారా విక్రయించడం జరుగుతుంది.

క్రొత్త తపాల బిళ్ళలను ఆదిలో విక్రయించటానికి అనుమతి పొందిన తపాలాబిళ్ళల విక్రయ కేంద్రాలలోనూ, పోస్టాఫీసులలోనూ, మొదటి రోజు కవర్లు ఒక్కొక్కటి 5 న.పై.కీ, పబ్లిసిటీ ఫోల్డర్లు ఒక్కొక్కటి 7 న.పై లకూ, లభ్యమవుతాయి.

కమర్షియల్ సేల్స్ టాక్సు సిబ్బంది తొలగింపు

హైదరాబాద్, సెప్టెం 19

బోర్డు ఆఫ్ రెవిన్యూలో పని చేయుచున్న కమర్షియల్ టాక్సు డిపార్టుమెంటులో గత నెల, కమర్షియల్ టాక్సు డెప్యూటీ కమిషనర్, "ఎవేషన్ పాత్" విభాగాన్ని రద్దుచేయడంద్వారా, సుమారు 30 గుమాస్తాలు, 30 ప్యూనులు తొలగింపబడినారు. యోగ్యతలు, సర్వీసుదృష్ట్యా కార్యాలయములోనికి తిరిగి తీసుకొనవలెనని తొలగింపబడిన ఉద్యోగులు ఆందోళన చేయుచున్నట్లు తెలియుచున్నది.

ఆసుపత్రులు : పారిశ్రామిక వివాదాల చట్టం

న్యూఢిల్లీ, సెప్టెం 19

పారిశ్రామిక వివాదాల చట్టం ఆసుపత్రులకు వర్తించకుండా చూడాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు నిన్న రాజ్యసభలో కేంద్రారోగ్య మంత్రి డా॥ సుశీలానయ్యర్ తెలిపారు.

సున్నితముగాను, నిరవధికంగాను వ్రాయుటకు

క్రెస్ట్ పెన్స్ (రిజిష్టర్డు)

నమ్మకంగా, మన్నిక అయినవి

సోల్ ఏజంట్లు:

క్రెస్ట్ పెన్ కంపెని

15-6-567, సిద్దంబర్ బజార్: హైదరాబాద్-12.

(SABA)

14 వ సంయుక్త వారం!

కౌసల్య ప్రొడక్షన్స్:

మంచి రోజులు వస్తాయి

సెలెక్టు భోలారం — విజయలక్ష్మి అమీర్‌పేట — అమర్ చిల్కలగూడ

ఆటలు: 2-30, 6-00, 9-30.

2వ వారం ప్రభాత్ - నిజామాబాద్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

10 వ సంయుక్త వారం!



రెండు థియేటర్లలో 3 ఆటలు: 2-45, 6-00, 9-30

నేడు సా॥ 3-30 గం. (మామూలు ఆటలతో)

ప్రారంభం

సౌందర్యమయంగా అద్భుతకళాఖండంగా మనస్సుల్లో ఎల్లప్పుడూ ప్రతిధ్వనిస్తూ చలనచిత్ర ప్రపంచంలో చరిత్రనే సృష్టించిన అసాధారణ చిత్రం మళ్ళీ ఆ మహల్‌కు మిమ్ములను వెంటగొని పోవడానికి వస్తోంది.

కమల్ అమ్రోహీస్:

మహల్ (కొత్త ప్రింటు)

తా: అశోక్‌కుమార్, మధుబాల, విజయలక్ష్మి, కుమార్.

నారంగ్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

4 వ సంయుక్త వారం!

సాగర్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-30, 9-45.

— బాక్సాఫీసు పిక్చర్స్ విడుదల.

క్రమశిక్షణ, జ్ఞాన సముపార్జన విద్యార్థుల ధ్యేయం కావాలి

జమీస్తానుపూరు విద్యార్థి సంఘ ప్రారంభోత్సవములో శ్రీ వి.పి. రాఘవాచారి ఉద్బోధ

హైదరాబాద్, సెప్టెం 19

ముషీరాబాదులోని జమీస్తానుపుర ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థి సంఘానికి నిన్న సాయంత్రముప్రారంభోత్సవముచేస్తూశాసనమండలిసభ్యులు ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యులు అగు శ్రీ వి.పి. రాఘవాచారి తమ ప్రసంగంలో విద్యార్థి సంఘాలు విద్యార్థులు ప్రధానముగా క్రమబద్ధమైన జీవితము గడుపుటకు, శాస్త్ర సాంకేతిక వైజ్ఞానిక దృష్టి నలవరచుకొనుటకు, దేశాభ్యుదయ కార్యక్రమాల్లో చైతన్య పాత్రవహించుటకు తగు వాతావరణము కలిగించాలని ఉద్ఘాటించారు. జమీస్తానుపుర ప్రభుత్వోన్నత పాఠశాలలోని బహుముఖ విద్యాకార్యక్రమాలను ప్రశంసించారు.

అతిథుల నాహ్వానిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి.వి. రామకృష్ణారావు, పాఠశాలలో నూటికి 90 మంది విద్యార్థులు వెనుకబడిన తరగతులకేకాక, కార్మిక వృత్తికి చెందిన వారగుటచేత, జంటనగరాల్లో కార్మిక సంక్షేమ విద్యా కేంద్రంగా విశేష స్థానము వహించినదనియు మిక్కిలి పేదబాలురకు ప్రాముఖ్యము ఉచిత మధ్యాహ్న భోజన వసతి కల్పించాలనియు, 1952లో స్థాపింపబడిన యీ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అఖిల భారత ఫుట్‌బాల్ కోచ్‌గా ప్రఖ్యాతికాంచిన కీర్తిశేషులు శ్రీ ఎస్. ఎ. రహీం రాష్ట్రోపాధ్యాయ సంఘ ప్రముఖ నాయకులు దివంగతులయిన శ్రీ షఫీర్ హుస్సేన్, సుశీలురులుగా పేరునొందిన శ్రీ అబ్బాస్ అలీ, ఉపాధ్యాయ ప్రవీణులుగా పేరునొందిన శ్రీ ఎ.ఎల్.ఎన్. మూర్తి, సాలెహోమ్మల పదవీ కాలంలో పాఠశాల రాజధానిలో విశిష్టస్థానమునలంకరించినదనియు, పాఠశాల కత్యంత సేవ చేసిన కీర్తిశేషులు శ్రీ రామయ్య జోషి యితర స్థానిక నాయకులు జమీస్తాన్‌పుర హైస్కూలును బహుళార్థ సాధకోన్నత పాఠశాలగా అప్‌గ్రేడు చేయుటకు ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేశారనియు, బాలుర క్రమశిక్షణ, తల్లిదండ్రుల సహకారము, ఉపాధ్యాయులమధ్య సత్సంబంధములు సాంప్రదాయముగాగల యీ పాఠశాలను తమ హయాంలో ఆదర్శ పాఠశాలగా రూపొందించుటకు సర్వప్రయత్నము చేయగలమని హామీ యిచ్చారు.

పాఠశాల తల్లిదండ్రుల సంఘాధ్యక్షులు శ్రీ షర్ఫుల్ హక్, విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ నరసింగరావు, సంఘ సభాపతులు శ్రీ. కె. వెంకటచలం సంఘబ్యాలపై ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ ఎం.ఎ. ఖుద్దూస్ వందన సమర్పణము కావించారు.

వ్యాయామ శిక్షకులు శ్రీయూసఫ్ అలీచే ఎన్.సి.సి. విన్యాసము, కళాశోధకులు శ్రీ రహీం చిత్రకళా ప్రదర్శనము, శ్రీ సంపత్కుమారాచార్య, శ్రీ ఎహసనుద్దీన్, శ్రీ దత్తాత్రేయ రావు, శ్రీ వెంకటచలం సంపాదకులుగా తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు కుడ్యమాస పత్రికల ప్రచురణ, సైన్సు ప్రయోగముల ప్రదర్శన, శ్రీ రామకృష్ణశాస్త్రి కన్వీనరుగా "మాథమెటిక్సు క్లబ్" ప్రారంభము, సోషల్ స్టడీస్ క్లబ్ ఆధ్వర్యమున సాంస్కృతికకార్యక్రమము! ప్రారంభోత్సవ సందర్భమున యేర్పాటు చేయబడ్డాయి.

లడఖ్ నిస్సైన్య ప్రాంతం

భారత పురోహితులు ప్రవేశించడానికి కూడా చైనా అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెం 19

గత అక్టోబరు సరిహద్దు పోరాటములో చనిపోయిన భారత సైనికులకు అంత్యక్రియలు జరిపే నిమిత్తం లడఖ్‌లోని నిస్సైన్య ప్రాంతంలోకి భారతీయులు ప్రవేశించడానికి చైనా ప్రభుత్వం అనుమతి నిరాకరించింది:

భారత రెడ్‌క్రాస్ బృందం చైనా ప్రభుత్వానికి అనుమతి కోరుతూ ఆగస్టు 20న లేఖవ్రాయగా అందుకు చైనా పై జవాబిచ్చింది.

భారతీయ పురోహితులు లడఖ్ నిస్సైన్య ప్రాంతంలోకి వెళ్ళి చనిపోయిన భారత సైనికుల అవశేషాలను చేర్చి అంత్యక్రియలు జరుపడానికి ఈ లేఖలో అనుమతి కోరారు.

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్

న్యూఢిల్లీ, సెప్టెం 19

పుదుచ్చేరి లెఫ్టినెంటు గవర్నరుగా సాయాజీ లక్ష్మణ్‌రావు నియమింపబడారు.

మంథెన శాఖా గ్రంథాలయ అధ్యక్షుని ఎన్నిక

కరీంనగరు, సెప్టెం 19

కరీంనగరు జిల్లాలో లోకల్ లైబ్రరీ అథారిటీ అధ్యక్షుడు శ్రీ ని వెంకటరామారావు అధ్యక్షతను మంథెన శాఖ గ్రంథాలయ భవనములోశాఖా గ్రంథాలయ సలహా సంఘ సభ్యులు సమావేశమై శ్రీ కర్నె పుల్లయ్యను ఏకగ్రీవముగా అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. మంథెన విజ్ఞాన ప్రచారిణీ గ్రంథాలయమునకు గల పూర్వ చరిత్ర ఉత్కృష్టమైనదని దానికై పలువురు ప్రముఖులు కృషిచేశారనీ ఆసంప్రదాయమును వారి ఆశయములను లోకల్ లైబ్రరీ అథారిటీ కాపాడవలెననీ శ్రీ వెంకటరామారావు అన్నారు.

గ్రంథాలయ భవనమును మరమ్మతు చేయుటకు లోకల్ లైబ్రరీ అథారిటీ కొంత ఆర్థిక సహాయము చేయవలెననీ ప్రజలనుండి విరాళములు వసూలు చేయుటకును, గ్రంథాలయమునకు పూర్వపు కమిటీవారు ఒక రేడియో కొనివ్వవలెననియు కోరుచూ తీర్మానములు చేయబడెను శాఖా గ్రంథాలయములో వారమునకొక నాడు మహిళలకు పత్రికా సౌకర్యములు కలిపించుటకు కూడా తీర్మానించబడెను.

కన్నాలకు గ్రంథాలయ యాత్ర

శ్రీ బి. వేంకటరామారావు శ్రీ ఎం. నర్సింహారెడ్డి, మంథెన గ్రంథాలయ సలహాసంఘ సభ్యులు శ్రీ లోకే విశ్వనాథరావు బ్రాంచి లైబ్రేరియన్ శ్రీ ప్రభాకర్‌రావులు మంథెన మండల 19వ తేదీన కన్నాల చేరుకొని అచట రవీంద్ర గ్రంథాలయమును పర్యవేక్షించి అచ్చటి స్థానికులను కలుసుకొన్నారు సరస్వతీ గ్రంథాలయఅధ్యక్షులు శ్రీ ఎం. వామన్ రెడ్డి శ్రీ ఎం. మాధవరెడ్డి (లైబ్రేరియన్) శ్రీ రాంరెడ్డి (సర్పంచ్) శ్రీ మధుసూదనరెడ్డి మున్నగు ప్రముఖులు అచ్చటి గ్రంథాలయము నిర్వహించుటలోని బాధక బాధకాలను వివరించారు.

కిర్ఫిజ్ దినోత్సవాలు

సైనిక సిబ్బంది ప్రధాని పాల్గొనుట

ఝాన్సీ, సెప్టెం 19

మొన్న ఝాన్సీలో ఆఫీసర్ల సభలో ఉపన్యసిస్తూ సైనికసిబ్బంది ప్రధాని జనరల్ జె. ఎన్. చౌదరి, ప్రస్తుతము దేశం యెదుర్కొంటున్న పరిస్థితులను వివరించారు. ఆఫీసర్లు, యితరసిబ్బంది మధ్య చక్కని సన్నిహిత సంబంధాలు పెంపొందవలసిన అవసరాన్నిగురించి ఆయన ఉద్ఘాటించారు.

హైదరాబాదు విజయంలో వెనకతీసుకున్న చర్యలను గుర్తుచేస్తూ ఆయన, ఆర్మర్డు డివిజనుకుచెందిన ఆఫీసర్లు, యితకుముందు అనేక సందర్భాలలో ప్రదర్శించినట్లే మంచి ఉత్సాహంతో పనిచేస్తూవుండాలని ఉద్బోధించారు.

కిర్ఫిజ్ దినోత్సవ 15వ వార్షికోత్సవములో పాల్గొనటానికి జనరల్ చౌదరి ఝాన్సీకి విచ్చేశారు. 1948 సెప్టెంబరు 17-18 తేదీలలో నిర్వహించబడిన "ఆపరేషన్ పోలో" జ్ఞాపకార్థం ఆర్మర్డు డివిజన్ ఈ ఉత్సవాలను జరుపుతున్నది జనరల్ చౌదరి నాయకత్వంకింద ఆర్మర్డు డివిజన్ ఈ చర్యలను విజయవంతముగా నిర్వహించింది. ఈ చర్యల సందర్భంలో ముందుగానే పథకాలను సవివరంగా తయారుచేసుకొని, ధైర్యముగా వాటిని అమలుపరచటం జరిగింది.

ఈ పట్టణానికి చేరగానే సైనికసిబ్బంది ప్రధానికి ఆర్మర్డుడివిజన్ సేనాని మేజర్ జనరల్ రాజేంద్ర సింగ్, మహావీర్‌చక్ర స్వాగతము చెప్పారు.

ఆర్మర్డుకోల్ 16 వ కావాలీరెజిమెంట్‌కు ఆధ్వర్యవహించిన మొదటి భారతీయ ఆఫీసరు జనరల్ చౌదరి ఈ రెజిమెంట్‌కు యిప్పుడు ఆయన కర్నల్‌గా వున్నారు.

బ్లాక్ మెయిలింగ్ కేసులో శ్రీవైద్యుల రమణారావు నిర్దోషిగా తీర్పు

హైదరాబాద్, సెప్టెం 19

ఆంధ్ర హెరాల్డు పత్రిక సంపాదకుడు శ్రీ వైద్యుల రమణారావు నిర్దోషిగా పేర్కొంటూ అరవ నగర మేజస్ట్రేట్ శ్రీ ఐ. రామనారాయణ రెడ్డి నిన్న తీర్పిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మానవ సహజ ధోరణికి విరుద్ధంగాను అసాధ్యాలతో కూడినదిగాను ఉన్నట్లు మేజస్ట్రేట్ పేర్కొన్నారు.

ఈస్టర్న్ సెయింట్స్ అను సంస్థ మేనేజర్ శ్రీ వి. కృష్ణమూర్తి అను నాతనిని శ్రీ వైద్యుల రమణారావు బ్లాక్ మెయిల్ చేసారు. 400 గుండీలను నేరారోపణ జరిగింది.

లేఖావళి

లైట్లులేని పాతమల్లేపల్లి గల్లీలు

ఆర్యా!

నగరంలో పాతమల్లేపల్లి చాల పేద ప్రజలు నివసిస్తున్న ప్రాంతమని అందరికీ తెలిసినవిషయమే. ఇక్కడ వీధులు అన్నీ ఇరుకుసందులతో కూడి ఉన్నవి. మున్సిపాలిటీ వారి ధర్మమా అటూ చాలకాలంక్రింద ఈ సన్నని గల్లీలలో నాలుగు స్తంభాలు ఏర్పాటుచేసి వీధి లైట్లు పెట్టించినారు. కాని కొంత కాలంనుంచి "విద్యుత్‌పొదుపు" కారణం వల్లనో ఏమో ఈ గల్లీలలో లైట్లు ఉన్నను ప్రజలకు ఏమాత్రము ప్రయోజనములేక, రాత్రివేళ అంధకారములో నడవవలసి వచ్చుచున్నది. తత్ఫలితంగావర్షాకాలపురోజుల్లో కాలు జారి బురదలోపడుట, కాళ్ళకు రాళ్ళు కొట్టుకొని క్రిందపడి గాయాలకు అనేక మంది లోనైనారు. ఇంతేకాక ఒక్కొక్కప్పుడు పశువులు కూడా ఎదురుపడి దగ్గరకువచ్చినదాకా తెలియక పోవటం, తెలిసినా వానిని తప్పుకొని పోవటానికి వీలులేక పోవటము జరుగుతున్నది. అటువంటి సమయాలలో పశువులవల్ల ఏమయినా ప్రమాదాలు జరిగినా ఆశ్చర్య పడవలసిన పనిలేదు. కాబట్టి పురపాలక సంఘము వారు విస్మరించక, ఇటువంటి గల్లీలలో మాత్రం ఎప్పుడునూ వెలుతురు ఉండేట్లుగా చేసి, ప్రస్తుతం ఉన్న ఇబ్బందుల నుండి ప్రజలకు విముక్తి కలిగిస్తారని ఆశిస్తున్నాను. ఇట్లు

సి. ముత్యాలు

పాతమల్లేపల్లి | 19-9-63



హైదరాబాద్-ఎ

సెప్టెంబరు 21 శనివారం

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని: (విజయవాడనుండి కిలే) 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె-వా, 7-15 సంగీతశిక్షణ (విజయవాడనుండి కిలే) 7-30 అల్లూరి వెంకటాద్రి స్వామి. 7-45 దేశభక్తి పాటలు (హిందీ) 8-00 అం-వా, 8-15 విజయవాడలె 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 రేడియో కళాశాల (విజయవాడనుండి కిలే), 1-30 లలిత సంగీతం: 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 కన్యాశుల్కం నాటిక (విజయవాడనుండి కిలే) 3-30 బాలానందము. 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 పత్రికాంశం, 6-20 నవరస్ ఉర్దూలో కార్యక్రమము 7-00 తె-వా, 7-15 ఘజల్ షాజ్ తకావత్; 7-25 క్రీడల ఉత్తరాలకుజవాబులు ఉర్దూ), 7-45 అభిజ్ఞుల అభిప్రాయం విజయవాడ నుండి కిలే) 8-00 వాల్మీకి రామాయణ్ కా యుద్ధవర్ణన్: కుంభకర్ణవధ్ ప్రసంగ (హిందీ) దేశబంధు విద్యాలంకార్, 8-10 విరామ సంగీతము, 8-15 ఢిల్లీనుండి కిలే, 8-25 విరామ సంగీతము, 8-30 రేడియో న్యూస్ కిలే 8-40 విరామసంగీతము, 8-45 పరిచయ పాఠము, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారతసంగీత కార్యక్రమము 11-00 అం-వా, 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

కడప

252.1 మీ (1190 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 2-00 వాతావరణ సూచన, 4-00 ప్రసార సమాప్తి.

67.12 మీ (4990 కిలోసై

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7 00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగము, విజయవాడనుండి కిలే), 7-40 విరామసంగీతం, 8.00 లయచిత్రం, 9-15 భారత్-చైనాభూతం, 9-25 విరామ సంగీతం, 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6 45 భక్తి రంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందము' 8-00 అం-వా, 8-15 దేశభక్తి గీతాలు, 8-30 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదు మినహా), 1-00 రేడియోకళాశాల, 1-30 భారత దేశం: చైనాభూతం 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, 2-30 కన్యాశుల్కం నాటిక 3-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 దేశరక్షణ మనకర్తవ్యం: 7-40 విరామసంగీతం, 7-45 అభిజ్ఞుల అభిప్రాయం: 8-00 ఫిల్మ్‌సంగీతం, 8-15 ఉభయ కుశలోపరి ప్రశ్నల ఉత్తరాలకు జవాబులు, 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-40 లలిత సంగీతం, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 భారత్-చైనాభూతము, 9-25 పల్లెపాట. 9-30 అఖిలభారత సంగీతకార్యక్రమం, 11-00 అం-వా, 11-05 వాతావరణ సూచన ప్రసార సమాప్తి, జనగణమన.

నేటినుండి

రీగల్ - హైదరాబాద్

పతాగౌరవమే సతకానందం

-: తెలుగు :-

తా: ఎస్. వి. రంగారావు, సంధ్య, పావుకారు జానకి, చలం, మాలిని మొ॥

ఆటలు: 8-00, 6-30, 9-30

—ఉదయశ్రీ రిలీజ్.

20 వ వారం!

కుటుంబములకు ఉత్తమ వినోద చిత్రం

వాసు ఫిల్మ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపారిఖ్, మహమూద్, సుభాషిణి, ఓంప్రకాష్.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

26 వ వారం!

బసంత్

రాజరాజేశ్వరి వరంగల్

లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి:

లవకుశ

(గేవాకలర్)

ప్రతిరోజు 2-00, 6-00, 9-45

—ఎక్సెల్సియర్ రిలీజ్

కైరాన్‌పై ఆరోపణల పరిశీలన

మరికొన్నాళ్ళు పడుతుందని రాజ్యసభలో శ్రీ నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెం 19

పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ పైగల ఆరోపణలన్నింటిని పరిశీలించడానికి తనకు కొంత కాలం పడుతుందని నేడు రాజ్యసభలో ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు. అన్ని విషయాలూ స్వయంగా పరిశీలించాలని భావించాను కాబట్టి అనేక పనుల మధ్య తీరికలేక ఈ కార్యక్రమాన్ని ఆలస్యానికి గురిచేస్తున్నందుకు నాదే పొరబాటని శ్రీ నెహ్రూ అన్నారు.

మంథెనలో శ్రీ గౌతమీ భజనమండలి ఎన్నికలు

మంథెన, సెప్టెం 19

శ్రీ శిలేశ్వర సిద్ధేశ్వరాలయంలో శ్రీ గౌతమీ భజనమండలియొక్క సర్వసభ్య సమావేశం జరిగి, నూతన సంవత్సరానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు.

అధ్యక్షులు; శ్రీ రంగిముత్తయ్య, కార్యదర్శి: శ్రీ రంగిచంటయ్య, కోశాధ్యక్షుడు; శ్రీ పంగుమారి రామన్న.

శ్రీయుతులు సువర్ణ విశ్వనాథం, పల్లినారాయణ సువర్ణ రాజేశ్వరరావు, మహావాది రాధాకిష్టయ్య, మహావాది బాలకిష్టయ్య, కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు.

మలయా ప్రధాని తునుకు అబ్దుల్ రహమాన్.

టెండర్ నోటీస్

గత టెండర్ అమ్మకంనుండి విరమింపబడియున్నట్టివి ఈ డివిజన్‌కు సంబంధించియున్న దిగువ కోప్సుకు టెండర్లు 30-9-1963 సా॥ 3-0 గం. వరకు అంగీకరించబడుచున్నవి. అట్టి వాటిని దిగువ సంతకం చేసిన వారి కార్యాలయంలో అదేరోజు తెరువబడును.

టెండర్ ఫారములు దిగువ సంతకం చేసిన వారి కార్యాలయములో 30-9-1963 మధ్యాహ్నం 12-0 గం.కు పొందవచ్చును.

13-6-63 తేదీ టెండర్ నోటీసులో అన్ని నిబంధనలు పేర్కొనబడియున్నట్టివి, యీ టెండర్ అమ్మకమునకుకూడా వర్తించబడును.

ఉద్దేశ్యముగల టెండరుదార్లు ఇతర వివరములను దిగువ సంతకం చేసిన వారి కార్యాలయంనుండి పొందవచ్చును.

కోప్ నెం. మరియు ఉన్న వరుసలు	పనిచేయు పద్ధతి
(1) సి. నెం. I పార్టు I డిస్‌లీ ఎఫ్. ఎస్.	సెల్ఫ్‌సన్-కమ్-ఇంప్రూమెంట్ వర్కింగ్ సర్కిల్
(2) సి. నెం. VIII ప్రాన్‌హిత ఇ. ఎస్.	" "
(3) మోడంతు రా సర్వే చేయబడిన గ్రామాయొక్క భాస్రా నెంబర్లు 111/18, 111/16, 111/21, 111/19 మరియు మోడంతు రా గ్రామంలో సర్వేచేయని ప్లాట్లు, 39, 40/1, 40/2, 42/3, 43, 44, 45, 46 మరియు 47.	శుభంగావున్నట్టి ప్రాంతాలు
(4) మోడంతు రా సర్వే చేయనివి భాస్రా నెంబర్లు 42/2, 42/1, 41/2, 41/1, 38 మరియు మోడంతు రా గ్రామం సర్వే అయినవి 7/1, 10/4, 109/13, మరియు 16/28.	" "

చాందా తేదీ: 4-9-1963. } డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ సౌత్ చాందా డివిజన్.

పీపుల్స్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ (చిక్కడపల్లి) లిమిటెడ్

(రిజిష్టర్డు నెం. 21022)

1-1-336-97 వివేకానగర్, చిక్కడపల్లి, హైదరాబాద్-(ఎ.పి)

తేదీ: 17 - 9 - 1963

నోటీస్

హైదరాబాద్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఆక్టు నెం. XVI 1952 యొక్క సెక్షన్ 22 క్రింద నాకు సంక్రమించిన అధికారములను అనుసరించి 24-12-1957 (వ్యవసాయం) జి. ఓ. ఎమ్.ఎస్. నెం. 2066 ప్రకారం మరియు 10-7-1963 తేదీ హైకోర్టు ఉత్తరువు ప్రకారం "పీపుల్స్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ (చిక్కడపల్లి) లిమిటెడ్ హైదరాబాద్ యొక్క అసాధారణ సర్వసభ్యసమావేశం 29-9-1963 ఆదివారం 2 గంటలకు సొసైటీ ఆవరణలో జరుపబడునని ఇందుమూలమున తెలియజేయనైనది. సొసైటీ ప్రెసిడెంటు ఎన్నికకును, మేనేజింగ్ కమిటీకి 9 మంది సభ్యుల ఎన్నుకొనుటకును యిది ఉద్దేశించబడినది. కావున పై సొసైటీకి చెందిన సభ్యులందరు సమావేశమునకు విచ్చేసి సభా కార్యక్రమములలో పాల్గొనవలసినదిగా కోరనైనది.

(సం) డిప్యూటీ రిజిస్ట్రార్ కో-ఆపరేటివ్ సొసైటీస్ సిటీ సర్కిల్ హైదరాబాద్.

4 వ సంయుక్త వారం

శతాబ్దిలో ఒకేసారివచ్చే వినోదరస ప్రధానమైన గాథ.

సుభాష్ దేశాయ్ సమర్పించు:

* బ్లఫ్ మాస్టర్ *

★ షమ్మీకపూర్, సైరాబాను, లలితాపవార్, నిరంజన్‌శర్మ, మోహన్ ఛోటి, రషీద్‌ఖాన్, టున్‌టున్, ప్రాణ్.

దర్శకత్వం: మన్‌మోహన్ దేశాయ్. సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ. పాటలు: బాలేంద్రకృష్ణ.

అశోక్ హైదరాబాద్ — మిసర్వా సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు రీగల్ టాకీస్ - పాతబస్తీ.

—రమేశ్ ఫిల్మ్స్ విడుదల.

ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (తెలంగాణ) కార్యాలయం,
ముషీరాబాద్ - హైదరాబాద్.

ఈ కార్పొరేషన్‌లో లభించే ఖాళీ సిమెంట్ సంచులు పనికిరాని వాటని కొనుటకు కొటేషన్లు కోరబడుచున్నవి.

టెండరు 1004 చొప్పున పేర్కొని కొటేషన్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (తెలంగాణ) ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ముషీరాబాద్‌కు 30-9-68 లోపు పంపగలరు. ఈ టెండరు అంగీకరించిన తేదీనుండి 6 మాసముల వరకు వర్తించును.

సం. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
(తెలంగాణ)

నేడు మధ్యాహ్నం 12-30 గం. గొప్ప విడుదల

యువతీ, యువకులప్రేమ సన్నివేశముల వినోదవంతంగా చిత్రించబడినది. మీరు ప్రేమ ప్రయత్నంలో వుండేయెడల తప్పక చూడవలసిన చిత్రం.

రావల్ ఫిలిమ్స్:

దిల్ హీ తో హై

★ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్‌హుసేన్, సబితాఛటర్జీ, లీలాచిట్నీస్, బాబులు పద్మిని, ప్రియదర్శిని ఆగ.

దర్శకత్వం:
పి. ఎల్. సంతోషి, అండ్ సి. ఎల్. రావల్

సంగీతం: రోషన్. పాటలు: సాహిర్.

ఒకే పర్యాయం: జమ్‌ఖండ్ హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్

రెండు థియేటర్లలో శుక్ర, శని, ఆది 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30 గం.

ఆటల వేళలలో హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్:
—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

నేడు సా॥ 3-00 గం. మ్యాట్నీతో ప్రారంభం

మనసు గగుర్పాటుచెందే సన్నివేశాలతో హాయిగొలిపే బాణీలతో, నయనానందకరమైన నృత్యాలతో ఈ చిత్రం నవరస భరితమైన కానుక.... అపూర్వమైన అద్భుత టిక్ ఛాయాగ్రహణానికి ఒజ్జబంతి.....

అలంకార్ చిత్రా (హైదరాబాద్) సమర్పించు:

నాగదేవత (తెలుగు)

దర్శకత్వం: శాంతిలాల్ సోని. సంగీతం: కోదండపాణి.

తా: అంజలీదేవి, మహిపాల్, శశికళ, బి. ఎమ్. వ్యాస్, నిరంజన్‌శర్మ.

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30.

—ఉషా ఫిలిమ్స్ విడుదల.

Edited printed published by N. Narotham Reddy M. A. for the Golkonda publications Ltd at Golkonda printing press Hyderabad A. P.

ప్రభుత్వాదేశాలను ధిక్కరిస్తున్న చైనా ప్రజలు

చైనాలో "వర్గశత్రువులు" చాలా ప్రాంతాలలో గోధుమ పంటలను నాశనం చేస్తున్నారని "ట్సింఘాయ్" అన్న దినపత్రిక యిటీవల మొరపెట్టుకుంది. ఈ నష్టానికి కారకులు "ఘూకామందులు భాగ్యవంతులైన రైతులు, దుండగులు" అని నిందించింది. వీరు కోతకు సిద్ధంగా ఉన్న పంటకు నిప్పంటించి ధ్వంసం చేస్తున్నారనీ, ఇంకా కోతకురాని పంటడాడా విపరీతమైన నష్టం కలిగిస్తున్నారనీ, కాబట్టి ఈ వర్గశత్రువులు పంటలకు నష్టం కలిగించకుండా వారిపట్ల ఎక్కువ జాగ్రత్త వహించటం అవసరమనీ, ఆ పత్రిక వ్రాసింది.

చైనా రైతులలోకలవరం బయలుదేరిందన్న వార్తలుగూడా హాంకాంగ్‌లోని చైనా పత్రికలలో వెలువడుతున్నాయి. చైనా ప్రధాన భూభాగానికి వచ్చే కూమింటాంగ్ "పత్రికల"కు సహాయం చేయడానికి క్వాంగ్‌తుంగ్ మార్పు కోస్తాలోవున్న రైతులలో రహస్య సంఘం ఒకటి వుందని కొన్ని వార్తలబట్టి తెలుస్తున్నది. దీని పేరు చుంగ్సింగ్ రహస్య సంఘం ప్రస్తుతానికి ఈ సంఘం తుంఘాయ్, లుఫెంగ్ ప్రాంతాలలో పనిచేస్తున్నది.

క్వాంగ్‌తుంగ్ రాష్ట్రంలోని భూన్యూ ప్రాంతంలోనూ, యితర ప్రాంతాలలోనూ ఉన్న రైతులకు వారి సొంత భూములలో ఉత్సాహం నశించిందని కొన్ని వార్తలబట్టి తెలుస్తున్నది. క్రిందటి చలికాలంలోనూ, వసంతంలోనూ ఈ రైతులు తీరిక సమయాలలో ఏదో పేడనీళ్ళు చన్నీళ్లుగా కాస్త డబ్బు సంపాదించుకుందామన్న ఆశతో సొంత భూములో కూరలు పండించటానికి, కోళ్ళను పెంచటానికి కష్టపడి పనిచేశారు. అయితే వేసిన పంటను ప్రభుత్వం కొనుగోలుచేస్తున్న సందర్భాలలోనూ, ప్రస్తుతం కొనసాగుతున్న "సోషలిస్టు విద్యా" బోధన ఉద్యమ సమయంలోనూ, రైతులను తమ సొంత భూములలో పండించిన వాటిని అసలు ధరకుగానీ, లేదా అంతకు కొద్దిగా మించిగానీ ప్రభుత్వ కొనుగోలు డిపోలకు అమ్మాలని ప్రభుత్వం ఆదేశించింది.

రైతులు, తమకు మోసం జరిగినట్లు భావించి, పంటను ప్రభుత్వ సంస్థలకు విక్రయించటానికి వ్యతిరేకించినారం భించారు. రైతులు తాము పండించిన వాటిని యథేచ్ఛగా మార్కెట్టులో విక్రయించటాన్ని నిరుత్సాహపరుస్తూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంది. తొలి చర్యగా గ్రామాలలో సంతలను పరిమితం చేస్తూనూ, అనుబంధ పంటలు వ్యక్తిగత వ్యాపారస్తులు విక్రయించటం నిషేధిస్తూనూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

వ్యాపారస్థులు తమ వ్యాపారాన్ని వదిలేసి, వ్యవసాయోత్పత్తి కృషిలో పాల్గొనడానికి తమ గ్రామాలకు తిరిగి వెళ్లాలని రాజకీయాధికారులు చెప్పిన మాటలను ఆ వ్యాపారస్థులు పాటించలేదు.

ప్రభుత్వం ఈ ప్రకారం ఉత్తర్వులు జారీచేసినా, కొన్ని ప్రాంతాలలో స్వేచ్ఛాయుత వ్యాపారం మాత్రం బాగా కొనసాగుతూనే వున్నది. ఉదాహరణకి పిఫిఛెన్‌ఛుంగ్‌షాన్ ప్రాంతాలలో యిటువంటి వ్యాపారం జరుగుతునేవున్నది ఆ చుట్టుపక్కల ప్రాంతాలలోని ప్రజలుదాన్ని "అంతర్జాతీయ మార్కెట్" అని పిలుస్తారు. అక్కడ రకరకాలైన వస్తువులు అమ్మకానికి రావటమే దానికి కారణం. అక్కడ విక్రయించటానికి ఆ పరిసర ప్రాంతాలలోని రైతులు తమ పంటను తీసుకు వస్తారు విదేశాలలోని చైనీయులు తమ బంధువులకు పంపిన చాలా వస్తువులు అమ్మకానికి అక్కడకు వస్తాయి. కాంటన్, కింగ్మెన్, ఫోషాన్‌లలో ఈ రకం మార్కెట్లు అకస్మాత్తుగా లేచాయి.

"జనసామాన్యానికీ-అధికారులకి మధ్య సంబంధాలు యేర్పరచటానికి ముఖ్య పద్ధతి, అన్న శీర్షిక క్రింద 1963 జులై 4 న సంపాదకీయం వ్రాస్తూ "పీపుల్స్ డెయిలీ" పత్రిక, దేశమంతటా గ్రామ ప్రాంతాలలో ఉత్పత్తి విభాగం, ఉత్పత్తి జట్టు స్థాయిలో 2 కోట్ల మందికి పైగా అధికారులు వున్నారనీ, 50 కోట్లకుపైగా రైతులు వున్నారనీ వెల్లడిచేసింది.

2 కోట్లు అన్న ఈ సంఖ్య గూడా గ్రామాలలోని "కామ్రేడ్ పరిపాలకుల" పూర్తి సంఖ్యకాదు. అధికార వర్గాలలో ఆఖరి రెండు వర్గాల్లో వారినే అంటే ఉత్పత్తి బృందాలు, విభాగాలు- అది సూచిస్తుంది. వీరికిపైగా మూడవవర్గంలోసామాన్య స్థాయి - చాలామంది అధికారులు వున్నారు. ఆఖరు మూడు వర్గాల్లోను ఈ వర్గంలోనే అధికారులు అధికం.

దురదృష్టవశాత్తూ ఈ"కామ్రేడ్లు" కష్టపడి పనిచేయాలి. వీరే పార్టీకి "కడ్డు చెవుల" వంటివారు. "విప్లవం" శ్రేయస్సుకొరకు వీరు ఏమి జరుగుతున్నది తెలుసుకుంటారు. "పరిశీలనలు జరపటంలో ఉత్తమమైన పద్ధతులలో యిదొకటి" అని "రెడ్ ఫ్లాగ్"[1963 జులై 10] పత్రిక వ్రాసింది. దేశభక్తితో కూడిన ఈ పనికి తగిన ప్రతిఫలం లభించక మానదు. వళ్ళువంచి పని చేయక పోయినప్పటికీ దేశభక్తి విప్లవాత్మక ఉత్సాహంగల కార్మికులు పొందేట్లుగా వారికి. సామాన్యపుజీతం లభిస్తుంది.

రైతులు తమకూ, తమ కుటుంబాలను పోషించటానికి చాలాఎక్కువగా అనేక సందర్భాల్లో అననుకూల పరిస్థితుల్లో గూడా - కష్టించి పని చేయవలసి వుంటుంది. అధికారులు ఈ విషయాలకై పాటుపడాలని చెప్పటం మూలముగా అటువంటి రైతులకీ-అధికారులకీ మధ్య సంబంధాలు మెరుగు పడవచ్చునని పార్టీ ఆశిస్తున్నది.

—రంజన్ రే

మెసర్ కల్యసూర్యనారాయ

ఉస్మాన్ సాహెబ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42262)
హైదరాబాద్, సెప్టెం 19
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలాకులుబియ్యం	57-00 60-00
కుజ్జులు	61-00 63-00
19 నెంబర్లు	55-00 58-00
దొడ్డ బియ్యం	52-00 53-50
బసంగి	54-00 56-00
నాసకరాములు	60-00 64-00
బంగారు తీగెలు	70-00 72-00
గొట్టెబియ్యం	48-00 51-00
24 నెంబర్లు	70-00 71-00
ఎస్.టి.కె. బియ్యం	68-00 70 00
కొత్తసాంబర్లు	65-00 78-78
పాతసాంబర్లు	68-00 78-00
కుసుమబియ్యం	60-00 61-00
పచ్చజొన్నలు	33-00 35-00
చట్టిజొన్నలు	30-00 37-00
తెల్లజొన్నలు	40-00 45-00
పసుపు	138-00 146-00
కందులుపెద్దవి	68-00 72-00
కందులుచిన్నవి	62-00 61-00
మినుములు	58-00 61-00
సెనగలు	48-00 50-50
పెసలు	34-00 42-50
ఉలవలు	29-50 30-00
బెల్లం	118-00 120-00
మిరపకాయలు	180-00 265-00
చింతపండు	45-00 65-00
ఉల్లిగడ్డ	22-00 29-00
యెల్లిగడ్డ	85-00 112-00
తెల్లనువ్వులు	85 00 100-00
ఆముదాలు	58-00 60-00
ధనియాలు	60-00 65-00
కుసుమలు	44-00 49-00
ఇలాయిపల్కు పెద్దది	118-00 118-00
ఇలాయిపల్కు సం॥1కి	88-00 920-
బన్సిగోధుమలు	51-00 65-00
శర్‌బతిగో	51-00 58-00
కందిపప్పు పెద్దది	94-00 98-00
కందిపప్పు చిన్నది	89-00 92-00
సెనగపప్పు	56-00 61-00
మినుపపప్పు	85-00 90-00
పెసరపప్పు	58-00 60-00
పల్కు నూనె 10కిలో	20-20 25-00
కల్నిపిండి	25-75 26-00
పతి గింజలు	34-00 35-00

ఎరువుల ధర తగ్గించనున్నట్టు కేంద్రమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెం 19

ఎరువుల ధరలను ప్రభుత్వం తగ్గించనున్నదనీ, ఈ విషయాన్ని ప్రస్తుత మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నదనీ కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఎరువుల దిగుమతి చేసుకోవడానికి గాను విదేశీ మారక ద్రవ్యాన్ని కేటాయించే విషయంపట్ల అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడానికి ప్రభుత్వం సంకల్పించిందని కూడా మంత్రి పేర్కొన్నారు.

నైట్రోజన్ ఎరువుల వాడటం వల్ల పొలానికి హాని కలుగుతుందని ప్రణాళికా సంఘసభ్యుడు వ్యక్తపరిచిన అభిప్రాయాలతో మంత్రి ఏకీభవిస్తారని శ్రీ శ్రీరామిరెడ్డి(కాంగ్రెస్) పళ్ళించారు.

దేశంలో విస్తారమైన భూమిగురించి మరియు వ్యవసాయకపరిస్థితులు తెలిసి నటువంటి వ్యక్తులెవరైనా సరే, ఎరువుల వాడకంపట్ల నిరుత్సాహాన్నివ్యక్తపర్చేవిధంగా మాట్లాడటం తనకు అర్థం కావడం లేదని డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ సమాధాన మిచ్చారు.

"కొందరువ్యక్తులు వ్యతిరేకాభిప్రాయంతో కూడ కున్నసలహాఇవ్వవచ్చు. అత్యధిక వ్యవసాయదారుల ప్రయోజనానికి అనుకూలముగా లేనట్టి అట్టి సలహాను మేము ఆచరించబోము" అన్నారు మంత్రి.

వ్యవసాయ ఉత్పత్తిలో యెరువుల వాడకంవల్ల హానికలగకపోవడ మాట అటుంచి, ఎంతో లాభం చేకూరిందని మంత్రి చెప్పారు.

మెడ్చల్ దివ్యజీవన సంఘ సభ్యుల యెన్నిక

మెడ్చల్, సెప్టెం 19

1963-64 సంవత్సరంనకు మెడ్చల్ దివ్యజీవన సంఘశాఖకి కింది సభ్యులు యెన్నికయ్యారు. అధ్యక్షులు శ్రీఎల్. జగదీశ్వరయ్య, ఉపాధ్యక్షులు శ్రీ టి. లింగయ్య, వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ పి. నరసింహారావు, సంయుక్తకార్యదర్శులు-శ్రీ పి. పండరినాథ్, శ్రీ శంకరప్ప-

దివ్యజీవన సంఘాధ్వర్యమున సెప్టెంబరు 16న టవున్ మున్సిపాలిటీ కార్యాలయములో చైర్మన్ శ్రీ జగదీశ్వరయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రసంగించుచూ శ్రీ క్రిదండి భక్తభక్తి వల్లభీర్థ మహారాజు (అఖిల భారత చైతన్యగండియ మతము, కలకత్తా కేంద్ర కార్యదర్శి) జీవితములో దైనిక జీవితము దు పరిపూర్ణతను సాధించుటకుభక్తియోగమే ఏకైక సాధనమని వక్కాణించారు. హైదరాబాదు దివ్యజీవన సంఘ కార్యదర్శి శ్రీ పి.వి. నరసింహారావు వందన సమర్పణం చేశారు.

అమెరికన్ జాజ్ సంగీత విద్వాంసుని రాక

న్యూఢిల్లీ, సెప్టెం 19

అమెరికా జాజ్ సంగీత విద్వాంసుడు డ్యూక్ ఎల్లింగ్టన్ ఆర్కెస్ట్రా బృందంవారు వచ్చే శనివారం నాడు ఢిల్లీకి చేరి, ఇండియాలో ఒక నెల పర్యటిస్తారు, ఆ తరువాతఆలిండియా రేడియో కోసం ఒక వారం రోజులు ప్రదర్శనాలు, ఉపన్యాసాలు ఇస్తారు. అవి టేపురికార్డు చేయబడుతాయి.

సెప్టెంబరు 28వ తేదీ శనివారం నాడు ఎల్లింగ్టన్, ఆయన ఆర్కెస్ట్రా

భువనగిరిమార్కెట్‌కు వచ్చే పశువులకు నీటి కొరత

[గోలకొండ పత్రిక విలేఖరి]
భువనగిరి, సెప్టెం 19

భువనగిరి మార్కెటు ముచి వ్యాపార కేంద్రము, ఇట్టి మార్కెట్‌కు గ్రామాలనుండి రైతులు వందలాదిగా బండ్లపై సరుకులు తీసుక వస్తారు. సరుకులు తీసుకవచ్చిన పశువుల సౌకర్యముల కొరకు మార్కెట్ కమిటీ వారు నీళ్ళ "హౌజు" నిర్మించి మోటల ద్వారాపశువులకు త్రాగే నీరు సదుపాయము కలిగించిరి. మాజీ మార్కెట్టు కమిటీ సభ్యులు మోటలను మాన్పించి నీటి యంత్రము నిర్మాణము చేసిరి. అట్టి యంత్రము నిర్మాణము చేసినప్పటినుండి మెకానికు చూడని దినము లేదు. దీనివలన పశువులు త్రాగే నీటికి చాల ఇబ్బంది కలుగుచున్నది. ఇట్టి ఇబ్బందిని దూరము చేయుటకు మార్కెట్ కమిటీ చేర్మన్ శ్రీ తుమ్మల లక్ష్మారెడ్డి కమిటీ సభ్యుల దృష్టికి తీసుకవచ్చి మళ్ళీ మంచి యంత్రము. తీసుక రావలయునని తీర్మానించి అట్టి తీర్మానము డైరెక్టరు వద్దకు అనుమతి కావలయుననికోరినట్లుతెలియుచునది,

కాని ఆ శాఖ డైరెక్టరు ఇక్కడ నున్న పరిస్థితులు మరియు ఇబ్బందులు వారికి తెలిసి కూడా కొత్త యంత్రము కొనుటకు అనుమతి ఇవ్వడంలో జాప్యము చేయుట చాల శోచనీయముగా నున్నది, పశువుల నీటి కొరత విషయములో ప్రభుత్వ అధికారి తెల్సి కూడ మౌనము వహించడము చాల విచారకరమేకాక రైతుల సౌకర్య కార్యక్రమాలు అభివృద్ధి ప్లానులు వారు ఏలా నిర్వహించుచున్నారో చాల ఆశ్చర్యకరముగా యున్నది

ఇక ముందైన మార్కెట్ కమిటీ ద్వారా రైతు సమస్యలు వచ్చిన వెంటనే ప్రభుత్వ అధికారులు జాప్యం చేయక వారి సమస్యలు వెంటనే తీర్చగలరని ప్రజలువిశ్వసించుచున్నారు

రైల్వేసిబ్బంది అశ్రద్ధ వల్ల వాగెన్‌కు ప్రమాదం

సికింద్రాబాదు నుండి వచ్చుచున్న గూడ్సు బండికి 15-9-68 తేది రాత్రి 5 గంటలకు బీబీనగర్ సమీపమున చాందా పరిగా వేయనందున రైలు ఇంజన్ నాలుగు వాగెన్ డబ్బాలు పట్టా నుండి క్రిందికి దిగటమువలన ప్రమాదము కల్గినది.

కొన్ని గంటల వరకు ప్యాసింజరు బండ్ల రాకపోకలకు ఆలస్యము జరిగినది. రైల్వేసిబ్బంది అశ్రద్ధవల్ల ప్రమాదము జరిగినట్లు తెలియుచున్నది. ఇకముందు ఇలాంటి ప్రమాదములు జరుగకుండా రైల్వేశాఖ వారుఆయాశాఖల సిబ్బందీలను తగు కట్టుదిట్టాలు చేయ ప్రజానీకము ఆశించుచున్నది.

హైదరాబాదుకు చేరి, ఆదిసోమవారాలలో అక్కడ కచేరీలు చేస్తారు వారం దరూ అక్టోబరు 1వ తేదీన హైదరాబాదునుంచి బెంగుళూరుకు వెళ్ళి అక్కడ 3వ తేదీన కచేరీ చేస్తారు. ఆ తరువాత అక్టోబరు 5వ తేదీకి మద్రాసు వచ్చి, 6,7 తేదీలలో కచేరీలు చేస్తారు. అక్టోబరు 8వ తేదీన బొంబాయికి. పిమ్మట కలకత్తాకు వెడతారు.

అమ్మకం ప్రకటన

1968 ఆగస్టు 27, 30 తేదీలలో నిర్వహించబడిన ముఖ్య వేలంలలో అమ్మకం జరుగకుండా మిగిలి వున్నట్టి స్టాండింగ్ కోప్స్ మరియు ఇతర కలప పన్ను 1963, అక్టోబర్ 7, 8 తేదీల్లో తిరిగి అమ్మకం జరుపబడును.

నూనూలు ప్రకారం చాందాలోని వెస్టుచాందా డివిజన్ యొక్క డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ కార్యాలయంలో అన్ని డివిజనులు మరియు రాజూరా సబ్ డివిజన్ యొక్క మొత్తం అమ్మకం జరుపబడును.

ఉద్దేశ్యంగల కొనుగోలు దార్లు అమ్మకపు జాహీరీనామా ఇతర వివరముల పొందుటకు డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్లతో సంప్రదించగలరు.

చాందా
తేది. 7-9-1968

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
సెంట్రల్ చాందా డివిజన్.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
సౌత్ చాందా డివిజన్.

సబ్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
రాజూరా-సబ్-డివిజన్

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
ఈస్టు చాందా డివిజన్.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్
సెంట్రల్ చాందా డివిజన్.

ఇండోనీషియాలోని బ్రిటిష్ కంపెనీలుకార్మికుల కైవసం

జకార్తా, సెప్టెం 19

నిన్న జకార్తాలో మలేషియా వ్యతిరేకప్రదర్శనలు హింసారూపంతాల్చిన సందర్భంగా ఇండోనీషియాలోని బ్రిటిష్, ఆస్ట్రేలియన్ ప్రజలుకుభద్రత కల్పించబడగలదని ఇండోనీషియా ప్రభుత్వం హామీ ఇచ్చింది. బ్రిటిష్ ఆస్ట్రేలియన్ స్త్రీలు పిల్లలు, ఇండోనీషియా విడిచి పోదలస్తున్నందున ఈ హామీ ప్రకటించబడింది.

ఈ ప్రకటనకు ముందు ప్రెసిడెంట్ సుకర్నోతో అమెరికా రాయబారి చర్చలు జరిపి ఇండోనీషియా ప్రదర్శకుల హింసా కాండను నిరసించాడు.

ఇండోనీషియాలోని బ్రిటిష్ కంపెనీలన్నింటినీ బలవంతాన కార్మికయూనియన్‌లు స్వాధీనపరుచుకున్నట్లుబ్రిటిష్ రాయబారి పేర్కొన్నాడు. బ్రిటిష్ ఆస్ట్రేలియన్ పౌరుల్ని ఇండోనీషియా నుండి సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికిగాను సింగపూర్ నుండి విమానాలు పంపబడుతున్నట్లు తెలుస్తున్నది.

వాషింగ్టన్‌లో భారతరక్షణ స్టాంపు ప్రదర్శన

వాషింగ్టన్, సెప్టెం 19

ఇక్కడ భారత ఆర్థిక వ్యవహారాల సలహాదారు శ్రీ కె. ఎన్. సుందర రాజన్ ఆయనసతీమణి, భారతసప్లయి విషయాల సలహాదారు శ్రీ పి. పి. అగర్వాల్, ఆయనసతీమణి, అమెరికా కెనడాలలో భారత ప్రభుత్వం తరపున క్రొత్తగా నియుక్తులైన పోస్టు బిళ్లల ఏజెంటు జాక్విన్ మిన్‌కన్‌లగౌరవార్థం వాషింగ్టన్ డిపార్టుమెంట్ స్టోరు డైనిగురూములో జరిగిన విందు సందర్భంలో భారత రక్షణ కృషికి సంబంధించిన క్రొత్త తపాలా బిళ్ళను ప్రదర్శించారు.

అమెరికా రాయబారి పేర్కొన్నాడు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్

కార్యదర్శిగా శ్రీ గురుదాస్ ఈ నెల 16 నుండి నియమింపబడ్డారు. సైనిక కార్యదర్శి పదవి రద్దుకావడంవల్ల ఆ పదవిలో ఉన్న శ్రీ ఎం. హెచ్. కె. ఘజ్నవీ గవర్నర్ గృహ విషయ కాంశాలు చూసేందుకు డిప్యూటీ కార్యదర్శిగా నియమితులయ్యారు.

విద్యాశాఖ ప్రకటన

హైదరాబాద్ ప్రభుత్వ శిక్షణ కళాశాలలో 1963 అక్టోబర్ నుండి 1964 మార్చివరకు కొద్దికాలం బి. ఎడ్. కోర్సుకు వెళ్ళుటకు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి సెకండరీ గ్రేడ్ శిక్షణ పొందియున్నట్టి ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దిగువ నుదాహరించిన నమూనాలో దరఖాస్తులు ప్రిన్సిపాల్ గవర్నమెంట్ ట్రెయినింగ్ కాలేజి బషీర్‌బాగ్ హైదరాబాద్‌కు 30-9-68 లోపు సరైన మార్గముద్వారా అందజేయుచు సకాలంలో అందుటకుగాను అడ్వాన్సు కాపీని ప్రిన్సిపాల్‌కు పంపవలెను. గడువు తేదీ తరువాత వచ్చే దరఖాస్తులు పరిశీలించబడవు.

శిక్షణ నిర్వహించే కేంద్రము లేక కేంద్రములు డైరెక్టర్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్‌చే నిర్ణయించబడును. మరియు అభ్యర్థులు అట్టి కేంద్రము లేక కేంద్రములకు తమ స్వంత ఖర్చుపై వెళ్లుటకు సిద్ధపడివుండవలెను. తగినంత మంది అభ్యర్థులుండే యెడల యీ కోర్సు నిర్వహించబడును. కోర్సు 14-10-68 నుండి ప్రారంభించి ఎన్నికయిన అభ్యర్థులకు ప్రవేశమునకై తెలియజేయబడును.

(సం) ప్రిన్సిపాల్

హైదరాబాద్ గవర్నమెంటు ట్రెయినింగ్ కాలేజీలో 1963 అక్టోబర్ నుండి 1964 మార్చి వరకు గల బి. ఎడ్. కొద్దికాలపు కోర్సులో ప్రవేశమునకు దరఖాస్తు ఫారం

1. దరఖాస్తుదారుని పేరు (పెద్దక్షరములలో) .....
2. తండ్రి పేరు .....
3. పుట్టిన తేది: 1963 అక్టోబర్ 1వ తేదీకి వయస్సు హెచ్. ఎస్. సి. సర్టిఫికెట్ కాపీ జతపరుచవలెను) .....
4. పదవిమరియు జిల్లా, తాలూకాలో సహా పనిచేయుచున్న స్కూల్ పేరు. .....
5. గుర్తింపబడిన స్కూల్‌లో ఉపాధ్యాయుడుగా నియామకపు తేది మరియు పొందిన సర్వీసు .....
6. సెకండరీ గ్రేడ్ ట్రెయినింగ్ పరీక్ష ప్యాసయిన తేది, నెం. మరియు సర్టిఫికెట్ తేది (సర్టిఫికెట్ కాపీ జతపరుచవలెను) .....
7. గ్రాడ్యుయేట్ అయిన యూనివర్సిటీ పేరు మరియు డిగ్రీ ప్యాసయిన తేది .....
8. ప్యాసైన డిగ్రీ ఎ ఏ /ఎం.ఎస్సి/ బి. ఎ, బి ఎస్సి., బి.కాం.) (సర్టిఫికెట్ కాపీ జతపరుచవలెను.) .....
9. పార్టు I. II మరియు III క్రింద గ్రాడ్యుయేట్ స్థాయిలో తీసుకొన్న సబ్జెక్టులు. .....
10. అభ్యర్థి సంతకం. .....

పైన పేర్కొనబడిన వివరములు నిజమైనవని ధ్రువపరుచబడినది.

ఇన్‌స్టిట్యూషన్ అధికారి సంతకం.

(నిఘారసు చేయబడినది)

ఆఫీసు సీలు మరియు తేదితో
ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ సంతకం

ఆబ్కారి సూపరింటెండెంటు కార్యాలయం
హైదరాబాద్ (దక్షిణ), నారాయణగూడ
తి. 7-9-1968.

ప్రకటన

యిందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునదేమనగా తి. 24-9-1968 మధ్యాహ్నము 2 గంటలకు పై కార్యాలయము ఆవరణములో యీ క్రింద పుదాహరింపబడిన వస్తువులు వేలము వేయబడును. దీనికి సంబంధించిన వివరములు వేలము షరతులు పై కార్యాలయమునుండి పనిచేయు వేళలలో తెలుసుకొన వచ్చును.

ఆబ్కారి సూపరింటెండెంటు యినుప పీపాలు - యిత్తడి, రాగి, పాత్రలు - చెక్కతునకలు - చించబడిన రబ్బరు ట్యూబుతునకలు - పీపాలు మొదలగునవి.

మనోహర్‌లో
నేడు, రేపు ఆదివారం
ఉ॥ 10-30 గం.
ప్రత్యేక ఆటలు:
జెమినీస్:
అపూర్వ సహోదరులు
: తెలుగు :
తా: భానుమతి,
ఎమ్. జి. రామ్‌చంద్రన్.

ఆలిండియా రేడియో
హైదరాబాద్

హైదరాబాద్ సరూర్‌నగర్, ట్రాన్స్‌మిటింగ్ స్టేషన్‌లోని 50 ఎకరముల స్థలంలో పెరిగిన పచ్చికనుకొనుటకు కోరబడిన డిపాజిట్ రు. 50/-లతో 25-9-1968 సా॥ 3-0 గం॥ వరకు కొటేషన్లు కోరబడుచున్నవి. ఇతర వివరములు స్టేషన్ డైరెక్టర్ ఆలిండియా రేడియో హైదరాబాద్ లేక ఇంజనీర్ ఆలిండియా రేడియో ట్రాన్స్‌మిటర్ బిల్డింగ్ సరూర్‌నగర్ హైదరాబాద్ నుండి పొందవచ్చును.

DA XXIV (99)/68

నేడు సా॥ 3-00 గం. గొప్ప విడుదల

నారాయణ్ కంపెనీ, ప్రొడక్షన్స్:

* దేవత *

తా: వైజయంతిమాల, అంజలి, జెమినీగణేశ్, కృష్ణకుమారి, బిపిన్ గుప్త, ఆగ.

దర్శకత్వం: పట్టన్న. సంగీతం: సి. రామ్‌చంద్ర.

మనోహర్- సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥